Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 150 | హైదరాబాద్ | గురువారం 23 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# హైకోర్టు తీర్పు సర్కారుకు చెంపపెట్టు

## వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్



కాళేశ్వరంలోని 100 కాంపొనెంట్లలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే.. రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ కాంగ్రెస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేసింది. ఇప్పటికైనా కక్షసాధింపులు మానుకొని.. మేడిగడ్డలోని ఆ రెండు పిల్లర్లకు వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలి.

**- హరీశ్‌రావు**

హైదరాబాద్: ప్రాథమిక హక్కులను, సహజ న్యాయ సూత్రాలను విస్మరిస్తూ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక చెల్లదని, దాని ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని భారాస నేత, అసెంబ్లీలో పార్టీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరంలోని 100 కాంపొనెంట్లలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే.. రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ కాంగ్రెస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా కక్షసాధింపులు మానుకొని.. మేడిగడ్డలోని ఆ రెండు పిల్లర్లకు వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం హరీశ్‌రావు తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడారు. "గత భారాస ప్రభుత్వంపై బురద జల్లి.. రాజకీయ లబ్ధి పొందాలన్న దురుద్దేశంతోనే ఎన్నికల ముందు.. ఎన్నికల తర్వాత రెండున్నరేళ్లుగా కాంగ్రెస్ రకరకాల లీకులు ఇస్తూ.. అక్రమ కేసులు బనాయిస్తూ వచ్చింది. హైకోర్టు తీర్పుతో ఆ ప్రచారం అసత్యమని తేలిపోయింది. కాళేశ్వరమే ఈ రాష్ట్రానికి ప్రాణాధారం. హైదరాబాద్ సహా 70% తెలంగాణకు తాగునీరు.. 37 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అద్భుత ప్రాజెక్టు ఇది. రాజకీయాలు

- మిగతా 2వ పేజీలో



## ఆధారాలు కోర్టు ముందు పెట్టడంలో రేవంత్ విఫలం

### హైకోర్టు తీర్పు సర్కార్‌కు చెంపపెట్టు : జి.కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ/హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారీ అవినీతి జరిగినట్లు ఆధారాలు ఉన్నప్పటికీ, వాటిని చట్టపరంగా కోర్టు ముందు సమర్థవంతంగా ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికలకు ముందు, ఎన్నికల

- మిగతా 2వ పేజీలో



## హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రలు పటాపంచలు

ఇది ముమ్మాటికీ తెలంగాణ రైతాంగ విజయం

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

- 2లో



ఫ్యూచర్ సిటీతోపాటు వివిధ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు కేటాయించిన భూములు, స్థానిక మార్కెట్ ధరలు, ఆయా కంపెనీలు చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్న మొత్తాన్ని అధికారులు వివరించారు. క్యూర్, ఫ్యూర్, రేర్ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు భూములు కేటాయించాలని రేవంత్ సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన అనుమతులు వేగంగా ఇవ్వాలని, అదే సమయంలో ఆయా కంపెనీలు పనులు త్వరగా ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

# పెట్టుబడులను పట్టాలెక్కించండి

**ఒప్పందాల అమల్లోవేగం పెంచండి.. వాటి అమల్లో ఎదురయ్యేఅడ్డంకులను తొలగించాలి**

### పర్యవేక్షణకు రియల్ టైండ్యాష్ బోర్డు.. పెట్టుబడులపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: వివిధ వేదికలపై ప్రముఖ కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) వేగంగా అమల్లోకి వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే భూముల కేటాయింపుతోపాటు ఇతర అనుమతులు ఇచ్చిన కంపెనీలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో పాటు ఇతర వేదికలపై వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఎంవోయూలపై పురోగతిపై రేవంత్‌రెడ్డి.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి బుధవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు సంబంధించి పనులు ప్రారంభమైన కంపెనీలు, అనుమతుల దశలో ఉన్న కంపెనీలతో పాటు సాంకేతిక, ఇతర సమస్యలతో పనులు పెండింగ్‌లో ఉన్న సంస్థల వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. ఫ్యూచర్ సిటీతోపాటు వివిధ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు కేటాయించిన భూములు, స్థానిక మార్కెట్ ధరలు, ఆయా కంపెనీలు చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్న మొత్తాన్ని అధికారులు వివరించారు. ప్రభుత్వ విధానం ప్రకారం క్యూర్, ఫ్యూర్, రేర్ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు భూములు కేటాయించాలని రేవంత్ సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన అనుమతులు వేగంగా ఇవ్వాలని, అదే సమయంలో ఆయా కంపెనీలు పనులు త్వరగా ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆయా కంపెనీలకు కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

**డేటా సెంటర్లపై...**

డేటా సెంటర్లకు ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగినవిధంగా ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలన్నారు. మల్టీ నేషనల్, మార్కెట్‌లో పేరు



## బెంగాల్‌లో నేడు తొలి దశ పోలింగ్

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల కమిషన్
- 2,450 కంపెనీల కేంద్ర బలగాల మోహరింపు
- బీజేపీకి కీలకంగా మారిన ఉత్తర బెంగాల్
- పట్టు నిలుపుకునేందుకు టీఎంసీ యత్నం
- బరిలో పలువురు ప్రముఖులు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో నేడు తొలి దశ పోలింగ్ జరగనుంది. అసెంబ్లీలోని మొత్తం 294 స్థానాలకు గాను 152 సీట్లకు ఎన్నిక జరగనుంది. ఉత్తర బెంగాల్‌లోని 8 జిల్లాలతోపాటు ముర్షిదాబాద్, హుగ్లీ, నడియా, బిర్భూమ్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించి ఉన్న 54 సీట్లు బీజేపీకి కీలకంగా మారాయి. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పోలింగ్‌లో 3.60 కోట్ల మంది

- మిగతా 2వ పేజీలో



## ఖర్గేకు ఈసీ నోటీసు

దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ ఒక ఉగ్రవాది అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించడాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. దీనిపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో ఎన్నికలకు ఒకరోజు ముందు ఈ పరిణామం చోటుచేసుకుంది. మంగళవారం చెన్నైలో ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బుధవారం ముగ్గురు కేంద్ర మంత్రుల నేతృత్వంలో భాజపా ప్రతినిధి బృందం ఈసీకి ఫిర్యాదు చేసింది. కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ డిమాండ్ చేశారు. విలేకరులతో నిర్మల మాట్లాడుతూ– 'ఖర్గే వ్యాఖ్యలు దారుణం. ప్రధాని మోదీకి మద్దతుగా ప్రజలిచ్చిన తీర్పును ఇది అవమానించడమే. మొత్తం వ్యవస్థనూ ఆయన అవమానించారు. ప్రధాని యావద్దేశానికి నాయకుడు. ఆయనపై కాంగ్రెస్ అమిత ద్వేషంతో రగిలిపోతోంది.. నిస్పృహతో మాట్లాడుతోంది. ఖర్గేపై కఠినంగా వ్యవహరించాలని ఈసీని డిమాండ్ చేశాం' అని వివరించారు.

ఖర్గేకు ఈసీ నోటీసు ఇవ్వడంపై కాంగ్రెస్ మండిపడింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు అనుబంధ కార్యాలయంలా ఈసీ పనిచేస్తోందనడానికి ఇదే ఉదాహరణ అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు.



## ప్రతి ఫైలు వెనుక ఓ సామాన్యుడి ఆశ

### నైతిక విలువలు, మానవీయ కోణం మర్చిపోవద్దు

గ్రూప్–1అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: 'మీరు సంతకం చేసే ప్రతి ఫైలు వెనుక ఒక సామాన్యుడి ఆశ ఉంటుంది. ఆ ఫైలును కేవలం కాగితంలా చూడకండి.. అది ఒకరి జీవితాన్ని మార్చే శక్తి అని గుర్తుంచుకోండి..'అంటూ కొత్తగా ఎంపికైన గ్రూప్--1 అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హితవు పలికారు. బుధవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో 6 వారాల పాటు 214 మంది అధికారుల కు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా సేవలో

- మిగతా 2వ పేజీలో



## చార్‌ధామ్‌లో డిజిటల్ ఉపవాసం

భక్తులకు మోదీ సూచన.. కేదార్‌నాథ్‌లో దర్శనాలు షురూ

- 2లో

# హైకోర్టు తీర్పు సర్కారుకు చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి అనేక వేదికలున్నాయి. కానీ రాష్ట్ర భవిష్యత్, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయకూడదు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ వైఫల్యాలను, స్కాములను బయటపెడుతున్నాం. సమాధానం చెప్పుకోలేక మమ్మల్ని సస్పెండ్ చేయడమే కాకుండా.. నేను అవినీతిని బయటపెట్టిన 48 గంటల్లోనే నా మీద రెండు ఎంక్వైరీలు వేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం మా పోరాటం ఆగదు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాటలకు ఎలాంటి విలువా లేదు. ముందుగా ఆయన గోదావరి-బనకచర్ల లింక్ ద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాలి. ఆంధ్రాకు ప్యాకేజీలు, ప్రాజెక్టులు వస్తుంటే.. తెలంగాణకు ఏమొస్తుందో సంజయ్ సమాధానం చెప్పాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# చార్‌ధామ్‌లో డిజిటల్ ఉపవాసం

## భక్తులకు ప్రధాని మోదీ సూచన

## కేదార్‌నాథ్‌లో దర్శనాలు షురూ

దిల్లీ, దేహ్రాదూన్: కేదార్‌నాథ్‌సహా చార్‌ధామ్‌లోని పుణ్యక్షేత్రాల సందర్శన భారతీయుల శాశ్వత విశ్వాసం, ఐక్యతలతోపాటు ఉన్నతమైన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్న సందర్భంగా బుధవారం భక్తులను ఉద్దేశించి మోదీ హిందీలో లేఖ రాశారు. భక్తులు తమ ప్రయాణంలో స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండి డిజిటల్ ఉపవాసం పాటిస్తూ ఉత్తరాఖండ్ ప్రకృతి అందాలను ఆస్వాదించాలని సూచించారు. పుణ్యక్షేత్రాలవద్ద పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరం, దివ్యమైన హిమాలయ భూమిపై పర్యావరణానికి తోడ్పాటు, బడ్జెట్‌లో కనీసం 5 శాతం డబ్బుతో స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, ప్రయాణ నియమ నిబంధనలు పాటించటం.. వంటి తీర్మానాలను యాత్రికులు చేసుకోవాలని కోరారు. హిమాలయాల ఒడిలో ఒదిగిన ఈ 4 ఆలయాలకు ఏటా వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని చాటుతున్నారని ప్రధాని తన లేఖలో తెలిపారు. ఈ నెల 19న గంగోత్రి, యమునోత్రి ద్వారాలు తెరుచుకోగా.. బుధవారం కేదార్‌నాథ్ ఆలయ దర్శనాలు ప్రారంభమయ్యాయి. గురువారం బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకోనున్నాయి. 15 క్వింటాళ్ల పూలతో అలంకరించిన కేదార్‌నాథ్ ఆలయంవద్ద బుధవారం వేలమంది భక్తులు గుమికూడి 'హర హర మహదేవ్' నినాదంతో హోరెత్తించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఈ వేడుకలో పాల్గొని తొలి పూజ చేశారు.

# ప్రతి ఫైలు వెనుక ఓ సామాన్యుడి ఆశ

(మొదటి పేజీ తరువాయి)

పాటించాల్సిన నైతిక విలువలు, పరిపాలనలో మానవీయ కోణాన్ని మర్చిపోవద్దని దిశానిర్దేశం చేశారు. 'వ్యవస్థలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి కానీ అందులో పనిచేసే వ్యక్తులు చూపే సానుభూతి మాత్రమే మార్పును తెస్తుంది. రైతు ఆశ, విద్యార్థి కల, రోగి ప్రాణం.. ఇవన్నీ మీరు తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటాయి. చట్టాలకు లోబడి ఉంటూనే, మానవీయ కోణంలో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి..'అని చెప్పారు.

### ఒత్తిళ్లకు లొంగొద్దు..

ఫైళ్లు, సమీక్షల హడావుడిలో పడి సామాన్యుడిని విస్మరించవద్దని, రైతు సాయం, విద్యార్థి స్కాలర్‌షిప్, రోగి ఆరోగ్యం మీ కలంపైనే ఆధారపడి ఉంటాయనే విషయం గుర్తుంచుకోవాలని భట్టి అన్నారు. అధికారులు ఒత్తిళ్లకు లొంగకుండా నైతిక విలువలతో పనిచేసినప్పుడే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న సమ్మిళిత వృద్ధిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే అని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠ మీ నడవడిక పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీహెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ శాంతికుమారి, కోర్సు డైరెక్టర్ అరుణ్ కుమార్, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌లో ఎవరి మాట చెల్లుతోంది?

## సైనిక, రాజకీయ నేతల సంఘర్షణ

**యుద్ధంపై ఇరాన్ ప్రభుత్వంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయా?**

**అతివాదులు, మితవాదుల మధ్య ఇరాన్ ఎటూ తేల్చుకోలేకపోతోందా?**



"ఇరాన్ ప్రభుత్వంలో చీలికలు తీవ్రంగా ఉన్నాయి. ఆ దేశ నేతలు, ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి, ఉమ్మడి ప్రతిపాదన చేసేందుకు వీలుగా సమయమిస్తున్నాం".. కాల్పుల విరమణ గడువు పొడిగింపు ప్రకటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలివి. ఆయన వ్యాఖ్యలు కొంతవరకు వాస్తవమే! యుద్ధాన్ని కొనసాగించడం, హర్మూజ్‌ను తెరవడం వంటి అంశాల్లో టెహ్రాన్ రాజకీయ, సైనిక నాయకత్వం మధ్య ఏకాభిప్రాయం లేదు!! సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తెరవెనుక పాత్రకే పరిమితమవుతున్న వేళ.. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్(ఐఆర్‌జీసీ) చీఫ్ అహ్మద్ వాహిదీ దేశంలో ఇప్పుడు అత్యంత శక్తిమంతమైన వ్యక్తుల్లో ఒకరిగా ఎదిగారు. ఐఆర్‌జీసీ- ఇరాన్‌లో అత్యంత శక్తిమంతమైన వ్యవస్థ. నిఘా నెట్‌వర్క్‌గా, ప్రాంతీయ పవర్ బ్రోకర్‌గానూ పనిచేస్తుంది. ప్రస్తుత యుద్ధంలో పలువురు సీనియర్ నేతలు మరణించి, సంప్రదాయ వ్యవస్థలు బలహీనపడటంతో.. ఇరాన్‌పై తన పట్టును ఐఆర్‌జీసీ మరింత పెంచుకుంది. దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్, అబ్బాస్ అరాగ్చీ వంటి రాజకీయ నాయకులు ప్రజల్లో ఉంటూ పాలనా విధులు నిర్వర్తిస్తున్నట్లు కనిపిస్తున్నా.. వారికున్న వాస్తవాధికారాలు తక్కువే! కాల్పుల విరమణ, యుద్ధం ముగింపునకు అరాగ్చీ వంటి నేతలు మొగ్గుచూపుతున్నా.. అమెరికా బలగాలు దిగ్బంధనాన్ని ఉపసంహరించుకునే వరకూ ఆ దిశగా అడుగులు వేయొద్దని వారిని ఐఆర్‌జీసీ ఆదేశించినట్లు తెలుస్తోంది.

### వాహిదీ.. ఘర్షణకే మొగ్గు!

ఐఆర్‌జీసీ వ్యవస్థాపక సభ్యుల్లో అహ్మద్ వాహిదీ ఒకరు. యుద్ధం ఆరంభంలోనే అమెరికా-ఇరాన్ దాడుల్లో అప్పటి ఐఆర్‌జీసీ చీఫ్ మరణించడంతో..వాహిదీ నాయకత్వ బాధ్యతలు చేపట్టారు. మిలిటరీ ఆపరేషన్లకు పరిమితం కాకుండా.. కాల్పుల విరమణ సంప్రదింపులు సహా పలు వ్యూహాత్మక నిర్ణయాల్లో ఘర్షణాత్మక ధోరణితోనే ఆ దేశం ముందుకెళ్లేలా తనదైన ముద్ర వేశారు.

### సంతకం చేసేదెవరు?

సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ప్రస్తుతానికి తిరుగులేని నేతగా ఏమీ వ్యవహరించడం లేదు. సమష్టి నాయకత్వ ఫ్రేమ్‌వర్క్‌తోనే ఆయన ముందుకెళు_న్నారు. ఈ పరిస్థితుల్లో అమెరికాతో శాంతి ఒప్పందం కుదిరినా.. దానిపై ఇరాన్ తరఫున ఎవరు సంతకం చేస్తారన్నదానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. ప్రభుత్వ నిర్ణయాలను తోసిరాజనే శక్తి ఐఆర్‌జీసీకి ఉండటం అందుకు ప్రధాన కారణం.

# పెట్టుబడులను పట్టాలెక్కించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్ఠలున్న కంపెనీలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి ఆయా సంస్థలు త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. వేగంగా ఎదుగుతున్న కంపెనీలు, భవిష్యత్‌లోనూ మంచి ప్రతిభ కనబర్చుతాయనుకునే సంస్థలకు తర్వాత ప్రాధాన్యం ఇవ్వాలని, మిగతా కంపెనీలను మూడో ప్రాధాన్యంగా ఎంచుకొని వాటి పెట్టుబడులు పట్టాలెక్కేలా ప్రేరణ కల్పించాలన్నారు.

### ఫ్యూచర్ సిటీ కార్యాలయ పనులు

ఫ్యూచర్ సిటీలో కార్యాలయం పనులు త్వరగా పూర్తి చేసి అక్కడే ఎంప్లాయీల అమలు, పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయిన కంపెనీల ప్రతినిధులతో చర్చించి వాటి ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీటిపై ఆయా శాఖల మంత్రులు తెలుసుకునేలా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసి రియల్ టైం అప్‌డేట్ ఉండాలన్నారు. పెట్టుబడులకు సంబంధించి ఒక పూర్తిస్థాయి మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో అది పని చేసేలా చూడాలన్నారు. టైర్-2, టైర్-3 సిటీల్లో ఏర్పాటు చేసిన ఐటీ టవర్లలో కొనసాగుతున్న కార్యకలాపాలపై సీఎం ఆరా తీశారు. ఆయా టవర్లను పూర్తి స్థాయిలో సదివనియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె.శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పాల్గొన్నారు.

### మెట్రోపై సమీక్ష

హైదరాబాద్ ఓల్డ్ సిటీలో మెట్రో పనులకు సంబంధించి మిగిలిన కొంత భూ సేకరణను వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిశ్రమల శాఖపై సమీక్షకు ముందు హైదరాబాద్ మెట్రో రైలు పనులపై సీఎం సమీక్షించారు. రెండేళ్లలోనే చాంద్రాయణగుట్ట వరకు మెట్రో పనులు పూర్తి కావాలని ఆదేశించారు. రెండో దశ మెట్రో అనుమతులు, బహదూర్‌గూడ వద్ద హైస్పీడ్ కారిడార్ వద్దకు మెట్రో విస్తరణ తదితర అంశాలపైనా చర్చించారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, మెట్రో సలహాదారు ఎన్‌వీఎస్ రెడ్డి పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుతో

# కాంగ్రెస్ కుట్రలు పటాపంచలు

**ఇది ముమ్మాటికీ తెలంగాణ రైతాంగ విజయం: కేటీఆర్**

హైదరాబాద్: కాళేశ్వరంపై అభాండాలు వేసి, అబద్ధాల ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీకి హైకోర్టు చెంపపెట్టులా తీర్పునిచ్చిందని, ఈ తీర్పుతో గెలిచింది ముమ్మాటికీ తెలంగాణ ప్రజలు, రైతాంగమేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇన్ని రోజులూ కాంగ్రెస్ చేసిన కుట్రలు ఈ తీర్పుతో పటాపంచలయ్యాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "అబద్ధాలతో నిజాన్ని ఎక్కువకాలం దాచలేరని, కాళేశ్వరం మహత్యాన్ని కనిపించకుండా చేయలేరని మళ్లీ తేలిపోయింది. రాహుల్‌గాంధీని తీసుకొచ్చి.. ఆ బ్యారేజ్ మీద నిలబెట్టి, అక్కడ ఉన్న ఒక పర్రెను చూపిస్తూ.. 'ఇది మొత్తం కూలిపోయింది.. కొట్టుకుపోయింది' అని చెప్పి చేసిన అసత్య ప్రచారం ఇవాళ కొట్టుకుపోయింది. అంతిమ విజయం సత్యానిదే అని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో రుజువైంది. ఇది మేడిగడ్డ కాదు.. మేటిగడ్డ అని తేలిపోయింది. రూ.94వేల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కూలితే.. ఆ మరమ్మతులకు రూ.400 కోట్లు అవసరమవగా.. మరమ్మతులు చేయడానికి స్వయంగా నిర్మాణ సంస్థనే ముందుకొచ్చింది. కానీ ఆ సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరించి అడ్డుకుంది. ప్రాజెక్టు పూర్తిగా కూలిపోవాలని కుట్రలు చేసింది. ఆ కుట్రలకు భాజపా అండగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూలిన ప్రాజెక్టులపై భాజపా ఎందుకు స్పందించడం లేదు? ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు నివేదికలు అడగలేదు? ఓటుకు నోటు కేసులో కేంద్ర సొలిసిటర్ జనరల్ ముందుకు ఎందుకు తీసుకెళ్లడం లేదు? తెలంగాణ అవినీతిపై ఆరోపణలు చేసే మోదీ, అమిత్‌షా, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఎందుకు దర్యాప్తు జరిపించడం లేదు? కాంగ్రెస్, భాజపాల మధ్య అంతర్గత ఒప్పందాలకు ఇదే నిదర్శనం. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్డీయే భాగస్వామిలా మారిపోయారు. ఈ తీర్పుతోనైనా కాంగ్రెస్ నేతలు వెంటనే మేడిగడ్డలో కుంగిన ఆ రెండు పిల్లర్లకు మరమ్మతులు చేపట్టాలి. మాపై కోపముంటే ఎన్ని విచారణలైనా చేసుకోండి. కానీ రైతులను మాత్రం ఇబ్బంది పెట్టొద్దు. కాళేశ్వరంపై కాంగ్రెస్ నేతలే ఏదో కుట్ర చేసి ఉంటారనేది ఇప్పటికీ నా నమ్మకం. రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు భారాస పార్టీ నైతిక మద్దతు ఉంటుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

### మా వాదనే నిజమైంది: భారాస నేతలు

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పుతో తమ వాదన నిజమైందని భారాస నేతలు అన్నారు. ఇది ప్రదేశ్ కాంగ్రెస్ ఘోష అని భారాస ముందే చెప్పిందని.. కేసీఆర్, హరీశ్‌రావులపై చేసిన ఆరోపణలు తప్పు అని నిరూపితం అయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం అర్థమవడానికి రెండున్నరేళ్ల సమయం పట్టిందని, మేడిగడ్డ లేకపోతే కరవు కాలంలో ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతుందని ఆందోళన వెలిబుచ్చారు. తెలంగాణ భవన్‌లో భారాస నేతలు జగదీశ్‌రెడ్డి, బోయినపల్లి వినోద్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, దేవీప్రసాద్ తదితరులు వేర్వేరుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇదే అంశంపై నేతలు వేముల ప్రశాంత్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు వేర్వేరు ప్రకటనల్లో స్పందించారు. "మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగడాన్ని యాక్ట్ ఆఫ్ గాడ్‌గా భావించాలి. కాళేశ్వరాన్ని అడ్డం పెట్టుకొని ఏపీకి నీళ్లను వదిలే కుట్రకు వారు పాల్పడ్డారు. ఇప్పటికైనా కాళేశ్వరం పంపులను ఆన్ చేయాలి. ఆర్టీసీ కార్మికులు, విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలి" అని డిమాండ్ చేశారు.

## ఆధారాలు కోర్టు ముందు పెట్టడంలో

# రేవంత్ విఫలం

(మొదటి పేజీ తరువాయి)



తర్వాత ప్రజలుకు ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే అవినీతి కేసుల్లో చట్టబద్ధమైన, పారదర్శకమైన చర్యలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పు నేప థ్యంలో.. రాహుల్, సీఎం రేవంత్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 'ఎన్నికల హామీలు ఎందుకు అమలు కాలేదు? అవినీతి కేసుల్లో చర్యలు ఎందుకు ఆలస్యమవుతున్నాయి? మీ ప్రభుత్వం, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతి ప్రభుత్వాలే కాబట్టి.. దొంగలుదొంగలు కలిసి తెలంగాణను దోచుకోవడంలో పోటీపడుతూ రాష్ట్రాన్ని నాశనం చేయాలని అనుకుం టున్నారా? అనే అంశాలుపై ప్రజలకు వివరణ ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, కేసీఆర్ కుటుంబంపై కానీ, గత ప్రభుత్వ అక్రమాలపై కానీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. 'నేను గిచ్చినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్లు చెయ్యి'అన్న చందంగా బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. అధికారంలోకి రాగానే.. కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, మంత్రులు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి పెద్ద పెద్ద హామీలిచ్చారన్నారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్నా.. ఏ ఒక్క అవినీతి, అవకతవకలపై సమగ్ర దర్యాప్తు చేపట్టలేదు, చర్యలు తీసుకోలేదని కిషన్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో మండిపడ్డారు.

# బాలెన్ షా సర్కార్‌కు నిరసన సెగ



ఖాఠ్మాండు, ఏప్రిల్ 22: నేపాల్ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించి, భారీ మెజారిటీతో అధికార పీఠాన్ని అధిరోహించిన బాలెన్ షా సర్కార్‌కు నెల తిరగకముందే నిరసన సెగ తగిలింది. ఖాఠ్మాండులోని దేశ పరిపాలన కేంద్రమైన 'సింఘా దర్బార్'ను ముట్టడించేందుకు బుధవారం విద్యార్థులు, వ్యాపారులు యత్నించారు. విద్యార్థి లోకం ఎక్కడికక్కడ యూనిఫాంలోనే నిరసన వ్యక్తం చేయడం గమనార్హం. ప్రధాని బాలెన్ షా విద్యార్థి సంఘాలను రద్దు చేయడం, భారత్ నుంచి వచ్చే వస్తువులపై అదనపు కస్టమ్స్ డ్యూటీ విధించడం వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడమే ఈ నిరసనలకు కారణం. భారత్ నుంచి వంద రూపాయల కంటే ఎక్కువ విలువైన వస్తువులను తీసుకువస్తే, వ్యాపారులు కచ్చితంగా పన్ను చెల్లించాలన్న నిబంధన వ్యాపారులకు ఆగ్రహం తెప్పించింది. తమ బతుకుదెరువును దెబ్బకొట్టడాన్ని వ్యాపారులు తీవ్రంగా తప్పుబడుతున్నారు. సరిహద్దు ప్రాంత ప్రజలు నిత్యావసరాల కోసం భారత్‌పైనే ఆధారపడతారని, ఇప్పుడు ఆ వస్తువులపై పన్ను విధించడం ఎంతవరకు సబబు అని ప్రశిస్తున్నారు. అలాగే, విద్యార్థులు కూడా అదే స్థాయిలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాము ఏరికోరి ఎన్నుకుంటే బాలెన్ షా విద్యార్థి సంఘాలను రద్దు చేయడమేంటని నిలదీస్తున్నారు. విద్యార్థి సంఘాల రద్దు, కస్టమ్స్ విధింపు నిర్ణయాన్ని బేషరతుగా ప్రధాని ఉప సంహ రించుకోవాలని విద్యార్థు లు, వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. ఒకప్పుడు, ఖాఠ్మండు మేయర్ గా పనిచేసి, ప్రజాస్వా మికవాదిగా పేరుగడించిన బాలెన్ షా ఇప్పుడిలాంటి ప్రజావ్యతిరేక, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకోవడమేంటని నిలదీస్తున్నాయి. మరోవైపు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హోం మంత్రి సుదాన్ గురుంగ్ తక్షణం రాజీనామా చేయాలని అక్కడి విపక్షాలు, పౌర సమా జం పట్టుబడుతున్నాయి. మంత్రి గురుంగ్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని, ఆయనకు ఆర్థిక నేరగాళ్లతోనూ సంబంధాలున్నాయని ఆరోపిస్తున్నాయి.

# బెంగాల్‌లో నేడు తొలి దశ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 167 మంది మహిళలు సహా మొత్తం 1,478 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. అత్యంత సమస్యాత్మకంగా గుర్తించిన 8 వేలకు పైగా పోలింగ్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈసీ రికార్డు స్థాయిలో 2,450 కంపెనీల బలగాలను మోహరించింది. వీరితోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దించింది.

### ప్రభావం చూపే కీలకాంశాలివే..

అవినీతి, నిరుద్యోగం వంటి కీలక అంశాల కంటే ఈసారి సామాజిక గుర్తింపు, పౌరసత్వం, ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు వంటి అంశాలకే ప్రాధాన్యం పెరిగిన విభిన్న పరిస్థితులు నెలకొన్న వేళ ఈ జిల్లాల్లో సాధించే ఆధిక్యాన్ని బట్టే బెంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టడం ఆధారపడి ఉందంటే అతిశయోక్తి కాదు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గట్టి ప్రతిపక్షంగా ఎదిగేందుకు ఉత్తర బెంగాల్‌లో సాధించిన ఫలితాలే కీలకంగా మారాయి. ఇదే ఊపుతో 2021 అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి దశలో ఈ ప్రాంతంలో ఉన్న 152 సీట్లకుగాను బీజేపీ 59 చోట్ల విజయం సాధించగా, అధికార టీఎంసీ 93 సీట్లు దక్కించుకుంది. ఉత్తరబెంగాల్‌లో బీజేపీ ప్రభావాన్ని అడ్డుకోవడం అధికార పక్షానికి కూడా చాలా కీలకం. ఎందుకంటే, ఇది రెండో దశతోపాటు రాష్ట్రంలో మొత్తం రాజకీయ వాతావరణంపైనా తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

### ప్రాంతాలేవైనా సర్ ఒక్కటే..

ఉత్తర బెంగాల్‌లో తేయాకు తోటలున్న జల్పాయ్‌గురి అలీపూర్‌దువార్, కొండప్రాంతాలైన డార్జిలింగ్, కాలింపాంగ్, రాజ్‌బన్షీలున్న కూచ్ బెహార్ ఉన్నాయి. సరిహద్దుల్లోని మల్దా, ఉత్తర దినాజ్‌పూర్, మైనారిటీల ప్రాబల్యమున్న ముర్షిదాబాద్, నడియాలున్నాయి. ఎన్ని తేడాలున్నప్పటికీ, ప్రతి జిల్లాలోనూ ఓటింగ్ సరళిని ప్రభావితం చేయనున్న ఏకైక అంశం ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) అనే చెప్పుకోవాలి. రాష్ట్రంలో సర్ కారణంగా 91 లక్షలకు పైగా పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారు. రాష్ట్రంలోని మొత్తం ఓట్లలో ఇవి సుమారు 12 శాతం. ఒక్క ముర్షిదాబాద్ జిల్లాలోనే 7.48 లక్షల ఓట్లు తొలగింపునకు గురయ్యాయి.

తర్వాత, నడియాలో 4.85 లక్షలు, మాల్దాలో 4.59 లక్షలు, ఉత్తర్ దినాజ్‌పూర్‌లో 3.63 లక్షలు, కూచ్ బెహార్‌లో 2.42లక్షలకు పైగా ఓట్లను పక్కనబెట్టారు. దీంతో, ఎన్నికల్లో ప్రచారాంశాలే ఏకంగా మారిపోయాయి. అవినీతి, నిరుద్యోగం, సంక్షేమ పథకాలు అప్రాధాన్యాంశాలు కాగా, పౌరసత్వం, చొరబాట్లు, బోగస్ ఓట్లు, తొలగింపునకు గురైన ఓటర్లు, విదేశీయులు వంటివాటికి ప్రాధాన్యం పెరిగిపోయింది. చొరబాట్లు, పౌరసత్వం అంశాలకు సర్‌ను రెఫరెండంగా బీజేపీ అభివర్ణించగా, నిజమైన ఓటర్లను ముఖ్యంగా మైనారిటీలు, వలస కార్మికులు, పేదల పేర్లను తొలగించారంటూ టీఎంసీ ప్రచారం చేసుకుంది.

### బరిలో పలువురు ప్రముఖులు

మొదటి దశ బరిలో పలువురు ప్రముఖ నేతలున్నారు. ముఖ్యంగా నందిగ్రామ్ నుంచి పోటీ చేస్తున్న ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి ఒకరు. 2021 ఎన్నికల్లో సీఎం మమతా బెనర్జీని ఆయన ఇక్కడ ఓడించారు. రాష్ట్రంలో బీజేపీ రాజకీయాలు ఈయన చుట్టూతా నడుస్తున్నాయి.



ఈసారి ఇక్కడ సువేందుకు నమ్మినబంటుగా ఉన్న పబిత్రా కర్ టీఎంసీ తరఫున బరిలో ఉన్నారు. అదేవిధంగా, బహరంపూర్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి, బీజేపీ ఎమ్మెల్యే సుబ్రతా మైత్రా పోటీ పడుతున్నారు. మాతాభంగలో కేంద్ర మాజీ మంత్రి నిశిత్ ప్రామాణిక్ పోటీ చేస్తున్నారు. ఖరగ్‌పూర్ సదర్‌లో రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్, టీఎంసీకి చెందిన ప్రదీప్ సర్కార్ తలపడుతున్నారు.

### నన్ను భయపెట్టాలని చూస్తున్నారు: మమత

ఆమ్‌డాంగా(పశ్చిమ బెంగాల్): పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల వేళ భారీ సంఖ్యలో శాంతి భద్రతల కోసమంటూ సాయుధ బలగాలను మోహరించడంతోపాటు సీఆర్‌పీఎఫ్ వాహనాలను రంగంలోకి దించడంపై సీఎం మమతా బెనర్జీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. లక్షలాదిగా బలగాలను తరలించి కేంద్రం తనను భయపెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. సీఎం మమత బుధవారం ఉత్తర 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో ఎన్నికల ర్యాలీల్లో ప్రసంగించారు. 'సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్‌ఎఫ్, బీఎస్‌ఎఫ్‌లతోపాట రైల్వే బలగాలను కూడా కేంద్రం ఇక్కడ ఎన్నికల కోసం తీసుకువచి?చంది ఎన్నికలంటే ప్రజాస్వామ్య పండగ మాత్రమే, ఎవరినీ చంపడానికి కాదు' అంటూ వ్యాఖ్యానించారు. 'ఎన్నికల కోసం బెంగాల్‌కు మునుపెన్నడూ లేని విధంగా సుమారు రెండు లక్షల కేంద్ర బలగాలను తీసుకువచ్చారు. ఇంత భారీ స్థాయిలో బలగాలను మోహరించి నన్ను భయపెట్టాలని చూస్తున్నారా?'అంటూ కేంద్రాన్ని ఆమె ప్రశ్నించారు.



## కలెక్టరేట్‌లో ప్రతిభ చూపిన గురుకుల విద్యార్థులకు పాఠశాలలో అభినందనలు

**సుల్తాన్ బాద్, ఏప్రిల్22 (ప్రజాతీర్పు)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి కలెక్టరేట్‌లో ఈ నెల 21న విద్యార్థుల ప్రతిభ ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలికలు పాల్గొని ప్రతిభ ప్రదర్శించారు. డాన్స్ ప్రదర్శనలో ఆకట్టుకున్న విద్యార్థులకు వెయ్యి రూపాయల నగదు బహుమతి, షీల్డ్స్, మెడల్స్ అందజేశారు. ఈ విజయంతో విద్యార్థులు పాఠశాలకు తిరిగి వచ్చిన అనంతరం ప్రిన్సిపాల్ ఎం. మంజుల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి అభినందనలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభతో పాఠశాలకు మంచి గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్. సృజన, ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థులను అభినందించారు.



## కొట్టె హనుమాండ్లు గారిని సన్మానించిన శ్రీ భోస్లే నారయణ రావు పటేల్

**భైంసా, ఏప్రిల్ 22 (ప్రజా తీర్పు)**

నిర్మల్ జిల్లా కుబీర్ మండల్ పాల్సీ మాజీ సర్పంచ్ కొట్టె హనుమాండ్లు గారు కాంగ్రెస్ పార్టీకి చేస్తున్నా సేవలనీ గుర్తించి వారికి శ్రీ భోస్లే నారయణ రావు పటేల్ గారి అద్వర్యంలో,నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీసెక్రెటరిగా ఎన్నుకోవడం. జరిగినది.అందుకు గానూ భోస్లే నారయణ రావు పటేల్ మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు,తెలియజేశారు.మరియు వారిని శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రేమనాథ్ రెడ్డి గారు,మాజీ పి ఎ సి స్ చైర్మెన్ శ్యాం రావు పటేల్ గారు,భైంసా ఆత్మ కమిటీ చైర్మెన్ సిద్దం వివేక్ గారు,మాజీ హల్ద ఉప హాలో సర్పంచ్, విజయ్ గారు,డి సి సి వైస్ ప్రెసిడెంట్ ధర్మ గౌడ్, మాజీ సర్పంచ్ దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.జిల్లా ఆత్మ కమిటి డైరెక్టర్ జాడే శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు.



## పన్నూర్‌లో రోడ్డు శుభ్రత కోసం నూతన స్విపింగ్ యంత్రం ప్రారంభం

**రామగిరి, ఏప్రిల్22 (ప్రజాతీర్పు)**

పన్నూర్ గ్రామ పంచాయితీ అభివృద్ధిలో భాగంగా గ్రామంలోని సెంటనరీ కాలనీ, శివరాంనగర్, వకీల్‌పల్లె, లద్నాపూర్ కాలనీలలో రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం మరియు దుమ్మును తొలగించేందుకు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో నూతన రోడ్డు స్విపింగ్ యంత్రాన్ని కొనుగోలు చేశారు. బుధవారం పన్నూర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఈ యంత్రాన్ని సర్పంచ్ చిందం మహేష్ ప్రారంభించారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, రోడ్లను పరిశుభ్రంగా ఉంచడం లక్ష్యంగా ఈ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో ఎంపిఓ సమ్మిరెడ్డి, గ్రామపంచాయితీ కార్యదర్శి ప్రేమలత, వార్డు సభ్యులు తన్నీరు ప్రదీప్, సల్పలా సదానందం, తాండ్ర ప్రశాంత్, కలువల రఘుపతి, ఎండి నూర్జహాన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ సిద్ధం మురళి, కారోబార్ పెరుమాండ్ల అభి, మోతుకూరి సాయి, బత్తుల శంకర్, అహ్మద్ పాషా, ఇజ్జగిరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతులు మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**భైంసా, ఏప్రిల్ 22 (ప్రజా తీర్పు)**

రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి,సూచించారు.బుధవారం దేగాం గ్రామం లో మొక్క జొన్న సబ్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.దేగాంతో పాటు పరిసర గ్రామాల రైతులు తమ పంటకు మద్దతు ధర పొందాలన్న ఉద్దేశ్యం తో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్,సహకారం తో సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మొక్క జొన్న క్వింటాలుకు 2400 రూపాయల ధర లభిస్తుందని అన్నారు.రైతుల కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినందుకు ఆమె ధన్యవాదములు తెలిపారు.. కార్యక్రమం లో పి.ఎ.సి.ఎస్. సొసైటీ సీఈఓ రాజు,ఉప సర్పంచ్ శివాజీ,వార్డు సభ్యులు పాతర్ల నరేష్, మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి సి కార్మికులకు అండగా ఉంటా..

### బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 22.**



జగిత్యాల ఆర్ టి సి డిపో వద్ద బుధవారం ఆర్ టి సి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి , దావా వసంత సురేష్ మరియు బి ఆర్ ఎస్ శ్రేణులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ టి సి కార్మికులకు ఈ పరిస్థితి రావటం బాధాకరం ఏ కార్మికుడు కూడా సమ్మెకు పోవాలని కోరుకోడు తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటుకు అండగా నిలిచింది ఆర్ టి సి కార్మికులు గతంలో కేసీఆర్ గారు పెద్ద మనసుతో ఆర్ టి సి సంస్థ ను ప్రభుత్వంలో విలీనం చేస్తాను అని తెలిపినారు కానీ అంతలోనే ఎలక్షన్ రావడం జరిగింది ఈ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఆర్ టి సి కార్మికులకు అన్ని రకాలుగా ఆదుకుంటాం అని తెలిపింది ఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది మహాలక్ష్మి పథకం అమలు అవుతున్నదానికి కారణం ఆర్ టి సి సంస్థ 5 డి ఎ లు పెండింగ్ లో ఉన్నాయి 2021,2025 ఆర్ టి సి అమలు చేయాలి ఆర్ టి సి నీ బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది బస్ ల సంఖ్య పెంచకుండా మహిళలకు మహా లక్ష్మీ పథకం ను నిర్వహిస్తున్నారు రేవంత్ రెడ్డి కి జ్ఞానం ఉందా మేనిఫెస్టో ఎన్నికల ప్రణాళికను ప్రభుత్వం చదువుకోవాలి సమ్మె పరిష్కారం లభిస్తుంది అనుకున్నాం మీరు తీసుకున్న నిర్ణయం గొప్పది. మేము మీకు అండగా ఉంటాం తోడుగా ఉంటాం ఆర్ టి సి సంస్థ కి నిధులు పూర్తి స్తాయి లో విడుదల చేయాలి ఆర్ టి సి ప్రభుత్వంలో విలీనం చేసే విధంగా అపాయింట్ డే ప్రకటించాలి ఈ ప్రభుత్వంలో సమ్మె అనివార్యం ఐనది ఇవాళ యూనియన్ ల పునరుద్ధరణ అవసరం పడ్డది రవాణా సదుపాయాలు మెరుగుపర్చాలి ఉద్యోగ భద్రత కల్పించాలి నేను ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల గురించి పాటుపడుతాను. ఈ కార్యక్రమంలో ఆర్ టి సి కార్మికులు, నాయకులు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, న్యాయవాది పుప్పాల అశోక్, శీలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు స్వయం ఉపాధి కొరకే కుట్టుమిషన్ కేంద్రాలు

- మహిళాభివృద్ధి శ్రీధర్ బాబు లక్ష్యం
- మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి

**మంథని, ఏప్రిల్ 22(ప్రజా తీర్పు)**

మంథని నియోజకవర్గ పరిధిలోని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో చైర్మన్ ముసుగుల సయేందర్ రెడ్డి తో కలిసి కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ప్రాంతాల్లోని మహిళలు ఉపాధి హామీ కోల్పోయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రి శ్రీధర్ బాబు మహిళల కొరకు ఈ పథకం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో శిక్షణ పొందినవారికి రాబోయే రోజుల్లో చక్కటి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు కుట్టే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలో మూడు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అయిందని ఇందులో శిక్షణ తీసుకుంటున్నవారికి భోజన సౌకర్యంతో పాటు మధ్యాహ్నం టీ స్నాక్స్ కూడా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ ఆధ్వర్యంలో మహిళల స్వాలంబన కొరకు ఈ పథకం ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారుపాక నిహారిక, పోతరవేణి రజిత, ఎరుకల స్రవంతి, జంబోజు శ్రీమతి, అలెప్ డైరెక్టర్ రమాదేవి, ఎంఎస్ఎంఈ తెప్పెల రజిత, వి. దేవిక, సిఓ లావణ్య, ఆర్పిలు శ్యామల, స్రవంతి, లక్ష్మీదేవి కే. రజిత లు పాల్గొన్నారు.

## రండి... తాత్కాలిక ఉద్యోగం ఇస్తాం

### టీజీఎస్ఆర్టీసీలో డ్రైవర్, కండక్టర్ పోస్టుల భర్తీకి ప్రకటన

**గోదావరిఖని, ఏప్రిల్ 22 ( ప్రజాతీర్పు)**

టీజీఎస్ఆర్టీసీలో సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో గోదావరిఖని డిపోలో తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులను భర్తీ చేసేందుకు డిపో మేనేజర్ నాగభూషణం ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం సమ్మె కారణంగా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా రవాణా సేవలను కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ వివరాలతో డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అర్హతలు: డ్రైవర్ పోస్టు: అభ్యర్థులు తప్పనిసరిగా హెవీ మోటార్ వాహన (హెచ్‌ఎంవీ) లైసెన్స్ కలిగి ఉండాలి. కనీసం 18 నెలల అనుభవం అవసరం. కండక్టర్ పోస్టు: పదో తరగతి ఉత్తీర్ణత ఉండాలి. వేతనం: రోజువారీ ప్రాతిపదికన డ్రైవర్‌కు రూ.1000, కండక్టర్‌కు రూ.800 చెల్లించనున్నట్లు తెలిపారు. ఇంకా వివరాల కోసం 9959225922, 9440619216 నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు.



## పిఆర్సి ప్రకటించకపోతే ఉద్యమిస్తాము

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 22.**

ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 లోపు పిఆర్సి ప్రకటించకపోతే ఉద్యమిస్తామని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు ఈ రోజు కోరుట్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐలాపూర్ లో బత్తుల రాజేశ్వర్ స్కూల్ అసిస్టెంట్ (గణితం) ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు పెండింగ్ బిల్స్ దాదాపు 13 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అదేవిధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని వారు కోరారు అనంతరం బత్తుల రాజేశ్వర్ గారి సేవలను కొనియాడారు అనంతరం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి గ్రామ సర్పంచ్ రామకృష్ణ మండల విద్యాధికారి నరేషం పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు అబ్దుల్ వాజిద్ సర్తాజ్ అహ్మద్ వెంకటేష్ ధరందీప్ తిరుపతి అడ్లగట్ట శ్రీనివాస్ అనుజ నరేందర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## మే డే వారోత్సవాలు జయప్రదం చేయాలి

### కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్, 22,(ప్రజాతీర్పు)**



140వ మే డే వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, పట్టణంలో చికాగో అమరవీరులను స్మరిస్తూ ఎర్రజెండాలు ఎగురవేసి నివాళులు అర్పించాలని సూచించారు. సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలో గ్రామ సర్పంచ్ చిలుక స్రవంతి సతీష్‌తో కలిసి జెండా నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మే డే వేడుకలను ఘనంగా నిర్వహించాలని కార్మికులను కోరారు. ఈ సందర్భంగా కడారి సునీల్ మాట్లాడుతూ, 1886లో పనిగంటల తగ్గింపు, పని భద్రత, బానిసత్వం నుంచి విముక్తి కోసం జరిగిన చారిత్రక పోరాటంలో కార్మికులు ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. వారి త్యాగాల ప్రతీకగా ఎర్రజెండా ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మే 1న గ్రామాలు, పట్టణాలు, పరిశ్రమల్లో ఎర్రజెండాలు ఎగురవేసి వారిని స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక హక్కులను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కార్మిక చట్టాలను సంక్షిప్తం చేస్తూ కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూసల శ్రీనివాస్, రావుల లచ్చయ్య, శంకరయ్య, రవి, అప్పల మల్లయ్య, నేదురి చందు, అప్పాల రాజు, కొమురయ్య, ఏదుల శంకరయ్య, సుద్దాల మల్లేష్, మేకల రాజు, అన్నారం సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యపై పెరుగుతున్న నమ్మకం..

- తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్లు కార్పొరేట్ స్థాయి విద్య..
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 22**




రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులతో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరిగిందని, ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో రోజురోజుకీ ప్రవేశాల సంఖ్య పెరుగుతుందని రాష్ట్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, సాంకేతిక విద్యను అందించడానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో విద్యార్థులకు అందించే ఆహార విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని డైట్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అంతేకాకుండా కాస్మెటిక్ చార్జీలను పెంచి ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. చదువు ద్వారానే సమాజంలో మార్పులు వస్తున్నాయని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని ఇందుకు ఆన్లైన్ ద్వారా వస్తున్న దరఖాస్తులే నిదర్శనమని మంత్రి తెలిపారు. సంక్షేమ హాస్టల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా తమ వంతుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం..

- కోటి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే
- గొల్లమాడ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**భైంసా, ఏప్రిల్ 22 (ప్రజా తీర్పు)**




నియోజకవర్గంలోని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్,అన్నారు. ఈ రోజు నర్సాపూర్ మండలంలోని తిమ్మాపూర్, గొల్లమాడ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం, పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తిమ్మాపూర్ గ్రామంలో 90 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనం, పాఠశాల ప్రహరీ గోడ , మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదే విధంగా గొల్లమాడ గ్రామంలో 24 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమత్తు పనులు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యా వైద్యం సాగునీరు అందించడమే లక్ష్యంగా తాను ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నానని, 28 ప్యాకేజీ పై పలుమార్లు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈప్యాకేజీ పూర్తయితే కుంటాల నర్సాపూర్ మండలాలకు 13 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.. తను శాసన సభ్యునిగా ఎన్నికైనప్పటినుంచి శాసనసభలో సమస్యలపై పలుమార్లు మాట్లాడడం జరిగిందని, అధికార పార్టీలో లేకున్నా అందరి సహకారంతో ప్రతి ఏట నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో లేని విధంగా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి 25 కోట్ల నిధులు, ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 220 కోట్ల రూపాయల నిధులు ఒకేసారి మంజూరు కావడం సంతోషకరమన్నారు. గతంలో లేని విధంగా తన హాయంలో అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. గొల్లమడ చెరువు ప్రధాన కాలువ సిసి లైనింగ్ కు నిధులు మంజూరు చేయిస్తానని, అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు ఇస్తానని చెప్పారు. వ్యాపారుల దోపిడీని అరికట్టేందుకు రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు గతంలో లేని విధంగా మొత్తం ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దశల వారిగా సబ్ సెంటర్లను పెంచనున్నట్లు చెప్పారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఆయా గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.



# కుక్కల దాడిలో వలస బాలిక మృతి

## ఇటుక బట్టీల వద్ద భద్రతా లోపాలపై సమతా సైనిక దళ్ ఆగ్రహం

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజాతీర్పు):**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ఇటుక బట్టీ వద్ద విషాద ఘటన చోటుచేసుకుంది.వలస కార్మికుల చిన్నారి దివ్య బేహారపై వీధి కుక్కలు దాడి చేసి మృతి చెందింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సమాచారం మేరకు, ఒడిశా రాష్ట్రానికి చెందిన బాబుర్ బెహరా, సరస్వతి దంపతులు జీవనోపాధి కోసం కాట్నపల్లి ఇటుక బట్టీలో పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నారు.వారి కుమార్తె దివ్య నివాస ప్రాంతం వద్ద ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రికి తరలించేలోపే చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.ఈ ఘటనపై సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది సహజ మరణం కాదని, ఇటుక బట్టీ యాజమాన్యం నిర్లక్ష్యం, అధికారుల నిర్లిప్తత కారణంగా జరిగిన ఘటన అని పేర్కొన్నారు.వలస కార్మికుల నివాస ప్రాంతాల్లో కనీస భద్రతా చర్యలు లేకపోవడం, వీధి కుక్కల సమస్యను పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు.ఇటుక బట్టీల వద్ద కార్మికులకు సురక్షిత వసతి, మౌలిక సదుపాయాలు కల్పించడం యాజమాన్యాల బాధ్యత అయినప్పటికీ అవి అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లల రక్షణకు తగిన చర్యలు లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని తెలిపారు.మృతి చెందిన బాలిక కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ప్రకటించాలని, ఇటుక బట్టీ యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వలస కూలీల నివాస ప్రాంతాల్లో తక్షణ భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని, వీధి కుక్కల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిర్లక్ష్యానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.. మంత్రి లక్ష్మణ్ కుమార్..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్22**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లోని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం గొల్లపెల్లి మండలం ఇస్రాజ్‌పల్లె గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మంత్రి అన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో తప్ప తాలు పేరుతో క్వింటాల్ కు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు కోతల విధించేవారని మంత్రి అన్నారు. మధ్యవర్తుల దోపిడీ లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా కొనుగోలు కేంద్రాల్లో చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, మండల అధ్యక్షుడు ముసుకు ని శాంత్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిసిఓ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 22(ప్రజాతీర్పు )**

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను , నూతన జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్రీనివాసరావు, కలెక్టరేట్లోని తన చాంబర్లో బుధవారం సాయంత్రం పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిసిఓ కు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

# ముధోల్ ప్రాజెక్టులో అంగన్వాడీ కేంద్రాల్లో అక్రమాలపై విచారణ చేయాలి - సిఐటియు డిమాండ్

## బొమ్మెనసురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

**భైంసా, ఏప్రిల్ 22 (ప్రజా తీర్పు)**




నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని ముధోల్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో తీవ్ర అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి.ప్రాజెక్టులో పనిచేస్తున్న సిడిపివో తనకు అనుకూలంగా మధ్యవర్తులను నియమించుకొని అంగన్వాడీ ఉపాధ్యాయినులపై ఆర్థిక భారం మోపుతున్నట్లు ఆరోపణలువెలు వడుతున్నాయి. అంగన్వాడీ ఉపాధ్యాయినులు సెలవు తీసుకోవాలంటే,ఆ రోజు వేతనాన్ని మధ్యవర్తుల ద్వారా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలా చెల్లించిన వారికి మాత్రమే హాజరు నమోదు చేసి సెలవులు మంజూరు చేస్తున్నట్లు తెలుస్తోంది. లేని పక్షంలో వేతనాల్లో కోతలు విధించడం, తరచూ తనిఖీలు చేయడం, చిన్న కారణాలకే మెమోలు ఇవ్వడం ద్వారా వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఫోన్‌పే,గూగుల్ పే వంటి డిజిటల్ మార్గాల ద్వారా వసూళ్ల జరుగుతున్నట్లు సమాచారం.ఇటీవల అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన కూరగాయలు,ఇతర సరుకుల బిల్లుల పేరుతో ఉపాధ్యాయినుల నుంచి రూ.750 నుండి రూ.1000 వరకు, ఆయాల నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. సంక్రాంతి, దసరా వంటి పండగల పేరుతో పని దినాల్లోని వేతనాలను కూడా అక్రమంగా కాజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంకా, చిన్నారులకు సరఫరా చేయాల్సిన పోషకాహారంలో కూడా నాసిరకం సరుకులు, చిన్న గుడ్లు సరఫరా చేసున్నట్లు తెలుస్తోంది.దీనిపై ప్రశ్నించిన, ఉపాధ్యాయినులను పర్యవేక్షణాధికారులు వేధిస్తు న్నారని సమాచారం. చిన్నారుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన అధికారులు ఈ విధంగా అవినీతి చర్యలకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయము. డిమాండ్లు, ముధోల్, భైంసా ప్రాజెక్టుల్లో జరుగుతున్న అక్రమాలపై వెంటనే ఉన్నతస్థాయి విచారణ జరపాలి,బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలిఅంగన్వాడీ ఉపాధ్యాయినులపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలి నాణ్యమైన పోషకాహారం సరఫరా జరిగేలా పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలి



# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు జనసేన మద్దతు

**గోదావరిఖని, ఏప్రిల్ 22 (ప్రజాతీర్పు)**

ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఆర్కె సాగర్ ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గ జనసేన నాయకులు కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్మికులతో కలిసి నినాదాలు చేశారు. ప్రభుత్వ మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు. జనసేన నాయకుడు మార్క అశ్రిత్ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవని, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం సమంజసం కాదని అన్నారు. రవాణా వ్యవస్థపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సామాన్యులు, కష్టజీవుల కోసం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బూస శ్రీనివాస్, కనగంటి మంగ, బషీరుద్దీన్, సంజీవ్, అంజి, జనసైనికులు, వీర మహిళలు, ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల ముఖ్య డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ వ్యవస్థను బలోపేతం చేస్తూ కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలని జనసేన నేతలు ప్రభుత్వాన్ని కోరారు.



# ఖర్గే దిష్టిబొమ్మ దహనం.. బీజేపీ నేతల నిరసన

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ నాయకులు పెద్దపల్లి మండల కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల శాఖ అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేల్పుల రమేష్ మాట్లాడుతూ, దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ఉగ్రవాదులను ప్రోత్సహించిన చరిత్ర కలిగిన పార్టీగా కాంగ్రెస్ ఉందని, అలాంటి పార్టీ నాయకులు ప్రధానిని ఉగ్రవాదిగా అభివర్ణించడం తగదని అన్నారు. దేశంలో సమానత్వం, ప్రజాస్వామ్య విలువలపై మాట్లాడే కాంగ్రెస్ పార్టీ, దాదాపు ఆరు దశాబ్దాలపాటు అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు వారి రాజకీయ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, మండల ఉపాధ్యక్షుడు మేడగొని శివయ్య, కోశాధికారి గాదాసి సతీష్, ముంజ రాజేందర్, శివ, యువమోర్చా మండల అధ్యక్షుడు రేండ్ల వేణు, పోగుల రాజు, కుక్క అంజి, సిందే శివ, సాయి తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు టీయూసీఐ మద్దతు

## ప్రభుత్వంలో విలీనం చేసి ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్

**గోదావరిఖని ఏప్రిల్ 22,(ప్రజాతీర్పు)**

ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బుధవారం గోదావరిఖనిలో నిర్వహించిన టీయూసీఐ పెద్దపల్లి జిల్లా ముఖ్య సమావేశంలో ఈ మేరకు నాయకులు ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు వైకుంఠం, సహాయ కార్యదర్శి గొల్లపల్లి చంద్రయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేపట్టారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ముందుగానే నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. సుమారు 41 రోజుల తర్వాత కమిటీ ఏర్పాటు చేశామని ప్రకటించడం ద్వారా కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, సంస్థలో ఎన్నికలు నిర్వహించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్లే సమ్మె పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. సమ్మెను పరిష్కరించాల్సిన ప్రభుత్వం దాన్ని అణిచివేయడానికి ప్రయత్నించడం సరికాదని, తెలంగాణ ప్రజలు ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో కలువల రాయమల్లు, చిలుక రాజు, నాని, క్రాంతి, రాజయ్య, కిష్ట స్వామి పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నాతరి స్వామి

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 22**



ఈ సమాజంలో దళిత అణగారిన వర్గాలపైన జరుగుతున్న అగ్రకుల దాడులు,పరువు హత్యలు, అత్యాచారాలు, మానభంగాలు,బహిష్కరణలపై ఎప్పటికప్పుడు ఖండిస్తూ అణగారిన వర్గాలకు అండగా నిలబడి,వారి ఆత్మ గౌరవం కోసం జాతిని చైతన్య పరుస్తూ, సామాజిక ఉద్యమాలు చేస్తూ,జాతి ఐక్యత కోసం కృషి చేస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతి కళావేదిక లో, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆదేశాల మేరకు మాదిగ హక్కుల దండోరా ఎం.హెచ్.డి జాతీయ అధ్యక్షుడు దండు సురేందర్ మాదిగ చేతుల మీదుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న దళిత రత్న అవార్డును అందుకున్న ఎం.హెచ్.డి నాయకులు, మన బెల్లంపల్లి పట్టణానికి చెందిన గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అకునూరి రాజ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శివాజీ కి పట్టణ అధ్యక్షుడు అలాగే బెల్లంపల్లి నియోజక వర్గం చాకేపల్లి చెందిన గోగర్ల శేఖర్ జిల్లా అధికార ప్రతినిధి కి ఇవ్వడాన్ని స్వాగతిస్తూ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలోని వారి నివాసంలో అభినందించిన టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతారీ స్వామి అలగే నాతరి స్వామి మాట్లాడుతూ ఈ అవార్డు మరింత మీ బాధ్యతను పెంచిందని , బాధ్యతయుతంగా అణగారిన వర్గాలకు అండగా నిలిచి ప్రజల మన్ననలను పొంది మరిన్ని అవార్డు లను అందుకోవాలని అన్నారు.



## వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు శాఖల వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,ఏప్రిల్ 22 (ప్రజాతీర్పు ):**

మన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు గాను ఇప్పటి నుంచే సంబంధిత శాఖల అధికారులందరూ తగు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాబోవు రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు ముందస్తు ప్రణాళికలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, ఎక్సై జ్, మున్సిపల్, తదితర శాఖల ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో నాటే మొక్కలకు సంబంధించి ప్రణాళికలు ఇప్పటినుంచి సిద్ధం చేసుకోవాలన్నారు. గతంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ ఆధ్వర్యంలో వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకానికి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న తాళ్ల గురజాల ఎస్సై

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల షాప్ రిపోర్టర్) ఏప్రిల్ 22**

బుధవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో ఉదయం 07 గంటలకు పోచమ్మ గుడి ప్రాంతంలో తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ పోలీసులు వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక మహేంద్ర బొలెరో వెహికల్ ఖా19ు 2172,నెంబర్ కలది, అతివేగంగా వెళ్తుండగా దాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో 07,ఆవులు 01, కోడెలేగా లను బంధించి వాటికి త్రాగడానికి కనీసం నీరు మరియు గడ్డి లేకుండా క్రూరంగా పరిమితికి మించి తీసుకెళ్తుండగా వెంటనే అట్టి వాహన డ్రైవరు ను ఎస్సై రామకృష్ణ విచారించగా అతని పేరు రామటెంకి పరమేష్,అని చెప్పి అతను మరియు గౌస్ ఖాన్ తండ్రి చోటే ఖాన్ నివాసం పెద్దపల్లి అను ఇద్దరు కలిసి ఇట్టి ఆవులను చింతలమానపల్లి సంత లో కొనుక్కొని సిద్దిపేట లోని కసాయి వాడికి అమ్మడానికి తరలిస్తున్నారని చెప్పగా వెంటనే అట్టి ఆవులను వాహనాన్ని స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించి వారి పైన అనిమల్ క్రూల్టీ అండ్ కౌ స్లాటర్ ూాక్ష్ం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు తాళ్ళగురిజాల ఎస్సై రామకృష్ణ తెలిపారు



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ -- నిత్యావసరాల పంపిణీ

**(మొక్క ఉపేందర్ ప్రజా తీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్,22;**

మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ చెంగిచెర్ల కమాన్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఆపోజిట్, పిల్లర్ నెంబర్ 132 వద్ద మేడిపల్లి మంచాల కాలనీలో నిత్యవసర సరుకులు అందజేయడానికి వస్తున్న ఓల్డ్ సిటీ సూర్య బాయ్ (గోల్డ్ మాన్), అలాగే వికలాంగుల కాంగ్రెస్ మేనిఫెస్టో సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం, మరుగుజ్జు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్, ఈ కార్యక్రమం శ్రీ రేణుక ఎల్లమ్మ ఫౌండేషన్ చైర్మన్ వల్లాల రేణుక భర్త సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతినెలా చేయడానికి రేణుక ఎల్లమ్మ ఫౌండేషన్ ముందుంటుంది అని తెలియజేశారు. ఇందులో భాగంగా టిఎక్స్ హాస్పిటల్ వారు బాలరాజు అండ్ టీం హెల్త్ క్యాంప్ కూడా నిర్వహించడం జరిగింది. ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ మోదాల అరుణ సైదులు, ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ నాయకుడు మొక్క ఉపేందర్, డిజేబుల్ రైట్ యాక్టివిస్ట్ వేణు గౌడ్, రాష్ట్రా లెప్రసీ సంఘం నాయకుడు రమేష్, విభిన్న ప్రతిభావంతుల సంఘం అధ్యక్షులు గొల్ల పాండు యాదవ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంఘం మొరిగాడి నరసింహ గౌడ్,సోషల్ ఆక్టివేట్ దానమ్మ, మాధవి, గంగమ్మ పద్మ రేణుక పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడ్డ యువకుని పై కేసు నమోదు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), ఏప్రిల్ 22**



జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఓ యువకుడు గంజాయితో పట్టుబడ్డాడు ధర్మపురి ఎస్సై జి.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం గా మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన ఈసారపు ప్రణీత్ కుమార్(25) అనే యువకుడు కొన్ని సంవత్సరాలుగా గంజాయి కి బానిసయ్యాడు. ఇదే క్రమంలో బుధవారం ధర్మపురి లోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద ముందస్తు సమాచారం మేరకు యువకుడిని తమ పోలీస్ సిబ్బందితో చాకచక్యంగా పట్టుకుని, విచారించగా యువకుని వద్ద 60 గ్రా. నిషేధిత గంజాయి దొరికినట్లు తెలిపారు. అట్టి గంజాయిని స్వాధీనం చేసుకుని యువకుని పై కేసు నమోదు చేసి, ఇద్దరు పంచ్ ల ముందు సీజ్ చేశామని ఎస్సై వెల్లడించారు. మాదక ద్రవ్యాలు సేవించిన, విక్రయించిన కఠిన శిక్షలు తప్పవని, నిషేధిత గంజాయితో పట్టుబడితే ఉపేక్షించేది లేదని ఎస్సై మహేష్ హెచ్చరించారు.



## బోసిపోయిన వేములవాడ బస్టాండ్

### ఆర్టీసీ సమ్మెతో వేములవాడలో ప్రయాణ సంక్షోభం



**(నాడకట్ల మధు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల) ఏప్రిల్ 22**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల జేఏసీ పిలుపుమేరకు సమ్మె ప్రారంభమైంది. తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చి 45 రోజులకు కూడా స్పందన లేకపోవడంతో తప్పని పరిస్థితిలో సమ్మెకు దిగామని నాయకులు తెలిపారు. ఆర్టీసీ సమ్మెతో వేములవాడ డిపోలో బస్సులు ఎక్కడికెక్కడ నిలిచిపోయాయి. తెల్లవారుజామున ఆర్టీసీ కార్మికులు డిపో ముందు నిరసన వ్యక్తం చేస్తూ, డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వేములవాడ డిపో ఆర్టీసీ నాయకులు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మేనిఫెస్టోలో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న ప్రభుత్వం పెడచెరిన పెట్టిందని, తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగామని, ఇప్పటికైనా తమకు రావలసిన పిఆర్సిని, పెండింగ్ బకాయిలను చెల్లించి, 32 న్యాయమైన డిమాండ్లను తీర్చాలని డిమాండ్ చేశారు.

## ఈ -టెండర్ రద్దు చేనేత కార్మికుల విజయం :

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 22.**



చేనేత కార్మికుల పొట్టకొట్టేలా ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన పి ఎం యూ ఈ -టెండర్ నోటిఫికేషన్ ను హైకోర్టు రద్దు చేయడం చేనేత కుటుంబాల విజయమని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 17 వేలకు పైగా హ్యాండ్ లుమ్స్ ఉండగా, వాటిపై ఆధారపడి 40 వేల చేనేత కుటుంబాలు పని చేస్తున్నాయని, కానీ రాష్ట్ర ప్రభుత్వం బడా కాంట్రాక్టర్ల ఒత్తిడి మేరకు ప్రత్యేక జీవో ద్వారా ఈ - టెండర్ విధానం తెచ్చి చేనేత కార్మికుల పొట్ట కొట్టాలని చూసిందన్నారు. దీనిపై చేనేత కార్మికులు హైకోర్టును ఆశ్రయించగా న్యాయం జరిగిందన్నారు. గురుకుల విద్యా సంస్థలు, అన్ని ప్రభుత్వ శాఖలు, సంస్థలకు అవసరమయ్యే బెడ్ షీట్లు, కార్పెట్లు, టవల్స్ అన్నీ టెస్కో ద్వారానే తీసుకోవాలనే హైకోర్టు వెంటనే యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని ఎమ్మెల్సీ రమణ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, వస్త్రాల కొనుగోళ్ళ కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించి, చేనేత కార్మికులకు పని కల్పించాలన్నారు. ఇందుకోసం అవసరమైన నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేయాలనీ ఎమ్మెల్సీ ఎల్. రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## సనుగుల పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**(నార కట్ల మధు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల ) ఏప్రిల్ 22**

ప్రాథమిక పాఠశాల సనుగులలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఇందులో వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి పాఠశాల విద్యార్థులను ఆశీర్వదించారు ఇందులో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకోసం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి డి.ఎసీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలను చేపడుతుందని ఇంటర్నేషనల్ స్థాయికి తగ్గ పాఠశాలలు కళాకారులు ఏర్పాటు చేసి విద్యను అందిఅతున్నామని చదుకున్న పిల్లలకి ఉద్యోగ రంగాల్లో ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం ఇచ్చేలా కృషి చేస్తున్నమని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ ఉప సర్పంచ్ శెనిగరపు స్వామి ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు స్థానికంగా ఉంటూ సేవలు అందించాలి

### హుస్నాబాద్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్ రెడ్డి

**సిద్దిపేట్ హుస్నాబాద్, ఏప్రిల్ 22 (ప్రజాతీర్పు)**



అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని, హుస్నాబాద్ మున్సిపాలిటీలో అధికారుల తీరుపై హుస్నాబాద్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్, టీపీఎస్, ఏఈతో పాటు కిందిస్థాయి సిబ్బంది ఎవరూ స్థానికంగా ఉండటం లేదని మండిపడ్డారు. హనుమకొండ, సిద్దిపేట, కరీంనగర్ వంటి పట్టణాల నుండి చుట్టపుచూపుగా వచ్చి వెళ్తున్నారని, దీనివల్ల స్థానిక సమస్యలు గాలికి కొట్టుకుపోతున్నాయని ఆరోపించారు. అక్రమ కట్టడాలకు అధికారుల సహకారం, ప్రాచీన కట్టడాలు, గ్రామకంఠం భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని వేణుగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. "అధికారులు ఫోన్ చేస్తే ఎత్తరు.. కేవలం అవినీతికి సహకరించే వారికే అందుబాటులో ఉంటారా?" అని ప్రశ్నించారు. తహసీల్దార్ జీవోలు ఇచ్చినప్పటికీ, కమిషనర్ అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. నిరాహార దీక్షకు హెచ్చరిక, అధికారులపై అజమాయిషీ లేని పాలకవర్గం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై మంత్రి పొన్నం ప్రభాకర్తో పాటు జిల్లా కలెక్టర్, మున్సిపల్ డైరెక్టర్కు స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లోగా అక్రమ కట్టడాలను నిలిపివేసి, అధికారులపై విచారణ జరపకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- కమిటీలతో కాలయాపన చేయడం తగదు
- బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి

**హుస్నాబాద్, ఏప్రిల్22 (ప్రజాతీర్పు)**



ఆర్టీసీ కార్మికులు గత రాత్రి నుండి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మెలో దిగడం, ఆర్టీసీ కార్మిక సంఘాలు గత 40 రోజుల క్రితమే సమ్మె నోటీసును ఆర్టీసీ యజమాన్యానికి ఇచ్చినప్పటికీ కావాలని కాలయాన చేయడం ఈ ప్రభుత్వానికి తగదన్నారు. ఆర్టీసీ కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, గతంలో పెట్టిన డిమాండ్లను పెట్టడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి గొప్పలు చెప్పడం సబబు కాదన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె లో దిగితే ప్రభుత్వం బెదిరింపుల దిగుతుందని, సమస్యలు పరిష్కరించకుండా మరోపక్క ప్రైవేట్ బస్సులను నడపడానికి ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల మందిగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేక పరిపాలన కొనసాగిస్తుందని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ చూసినా సమ్మెలే జరుగుతున్నాయి గానీ ఏ ఒక్క సమస్య పరిష్కరించకుండా మాటలతో కాలం గడుపుతుందన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే ప్రతిపక్షాలపై కాంగ్రెస్ ఏడుపు ఎందుకని ప్రశ్నించారు. ఆర్టీసీ సమ్మెను ప్రతిపక్షాలు ప్రోత్సహిస్తున్నాయని ఆరోపణ చేయడం తగదని, కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనంతో కార్మికులు సమ్మెకు వస్తే ప్రతిపక్షాలపై మాట్లాడడం ఎందుకని ప్రశ్నించారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి ఆర్టీసీ జేఏసీని వెంటనే చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేనిచో ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్ పాష, నియోజకవర్గ అధికార ప్రతినిధి సుద్దాల చంద్రయ్య, కౌన్సిలర్లు గాదేపాక రవీందర్, గడిపే సతీష్, నాయకులు చిత్తారి శ్రీనివాస్, అనుమల్ల ప్రభాకర్ రెడ్డి, మేకల వికాస్ యాదవ్, వెంకన్న గౌడ్, గడ్డం సదానందం, కనకయ్య మరియు కార్మికులు పాల్గొన్నారు.

# మా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి

- మేము రహదారిని ఆక్రమించలేదు
- అన్యాయంగా మాకు నోటీసులు ఇవ్వడం సరికాదు
- సమస్య పరిష్కారం పై గ్రామ సర్పంచ్ కు వినతి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజా తీర్పు, ఎండపల్లి ) ఏప్రిల్ 22:**



తాము ఎలాంటి రహదారిని ఆక్రమించలేదని , కొన్నేళ్లుగా నిర్మించుకున్న ఇళ్లకు రహదారి ఆక్రమణ అని నోటీసులు ఇవ్వడం సరికాదని , ఇలా సంవత్సరాల తరబడి ఇదే తతంగం నడిపించడం సరికాదని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎస్సీ (మాల)కాలనీలో గల కొందరు వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీ నుండి వచ్చిన అక్రమ నిర్మాణ నోటీసులపై వారు గ్రామ పంచాయతీ సర్పంచ్ బండమీది కవిత –గోపి లకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం బాధితులు మీడియాతో మాట్లాడుతూ వెల్గటూర్ మండల కేంద్రం పరిధిలో ఉన్న ఎస్సీ (మాల)కాలనీ లో 180 సర్వే నంబర్ లో గల మూగల రాజయ్య , పొనగంటి ధరణి దేవి , జూపాక నారాయణ , మూగల రామయ్య , మూగల సతీష్ అనే వ్యక్తుల ఇళ్ళు కొందరివి గత 20 ఏళ్ల నుండి కొందరివి 40 సంవత్సరాలు తమ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్నారు. కాగా ఈ ఐదుగురు ఇండ్లు జగిత్యాల రహదారి పక్కన ఉన్నాయని , ఈ ఇళ్లకు వారు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పూర్వపు గ్రామ పంచాయతీ కాలి నడక దారిని ఆక్రమించినట్లు వారికి గ్రామ పంచాయతీ నుండి గత కొన్నేళ్లుగా నోటీసులు పంపించి, తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు . గత కొన్నేళ్లుగా తాము నిర్మించుకున్న ఇండ్లపై కొందరు వైట్ కలర్ వ్యక్తులు కక్షపూరితంగా అధికారుల కు ఫిర్యాదు లు చేస్తూ,నోటీసుల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. మేము ఎలాంటి రహదారిని ఆక్రమించలేదని, అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు చేయలేదని మా కాలనీలో కొంతమంది అసైన్డ్ భూములలో ప్లాట్లు నిర్మించుకున్న వారిపై ఎలాంటి నోటీసులు జారీ చేయని అధికారులు మా సొంత స్థలంలో నిర్మించుకున్న ఇండ్ల కు నోటీసులు జారీ చేయడం బాధాకరమని వాపోయారు. మా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ సర్పంచ్ కు వినతిపత్రం అందజేశామని అన్నారు. మా సమస్య పరిష్కారం కాకుంటే మాకు చావే శరణ్యమని బాధితులు మదనపడుతున్నారు.



## మున్నూరు కాపు కళ్యాణ మండపం ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**(కవ్వాల సురేందర్, ప్రజా తీర్పు,వేములవాడ) ఏప్రిల్ 22**


వేములవాడలో నూతనంగా నిర్మించిన మున్నూరు కాపు కళ్యాణ మండపాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు..ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ కు సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, కులం అంటే బలం, బలగం" అని పేర్కొన్నారు. ఈ మండప నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు.అలాగే ఈ కళ్యాణ మండపం నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మున్నూరు కాపు ఐక్యతకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్,సత్రం అధ్యక్షులు కోయినేని బాలయ్య, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యతో పాటు సంఘం సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## జాగృతి పోస్టర్ ఆవిష్కరణ

**నాడకట్ల మధు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల) ఏప్రిల్ 22**

వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్తగా ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ నూనె మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో, వేములవాడ పట్టణం ఇంచార్జ్ తోట కనకయ్య, చందుర్తి మండల ఇన్చార్జ్ సలెంద్ర నవీన్, కోనరావుపేట మండలం ఇంచార్జి కులేరు వినయ్, వేములవాడ రూరల్ ఇంచార్జి తుమ్మల దిలీప్, కథలాపూర్ మండలం ఇంచార్జ్ అండ్ సాహిత్య విభాగం జిల్లా అధ్యక్షులు జగిత్యాల అలీబాయ్ తో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేసిన తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్. ఈ కార్యక్రమంలో జాగృతి గంబీరావుపేట మండలం ఇంచార్జి కూర సురేష్, ఎల్లారెడ్డిపేట మండలం ఇంచార్జి కదిరే భాస్కర్ గౌడ్, ముస్తాబాద్ మండలం ఇంచార్జి రమేష్, జాగృతి నాయకులు లక్ష్మణ్ నక్క, రమేష్, గట్టు తిరుపతి మల్యాల స్వామి, వావిలాల మురళి, వెలుపుల దుర్గయ్య, తోట రాజు, మార్వాడి దేవరాజు, యమన్నగారి పాపారావు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క గత 20 సంవత్సరాల క్రితం తెలంగాణ జాగృతి సంస్థను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ యువతకు మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా అనేక మంది యువతీ యువకులకు ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి కల్పించడమే కాకుండా తెలంగాణ మలిదశ ఉద్యమంలో బతుకమ్మను నెత్తిన పెట్టుకొని పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేసిన దీరవనిత కల్వకుంట్ల కవితక్క అలాంటి కవితక్కను ఈ మధ్యకాలంలో ఎదుగుదలను ఓర్వలేక సొంత బిఆర్ఎస్ పార్టీలో కొంతమంది కుటుంబ సభ్యులే అక్కను వెన్నుపోటుపోవడమే కాకుండా చెయ్యని తప్పుకు ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఇరికించి ఐదు నెలలు అక్రమంగా జైలు పంపించి రాక్షస ఆనందం పొందారు. కాకుండా అక్క చెయ్యని తప్పుకు ఎలాంటి నోటీసులు లేకుండా బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది కానీ అక్క ఎవరికి భయపడకుండా రాణి రుద్రమదేవి లాగా రాష్ట్రంలోని 20 జిల్లాలు జనంబాట కార్యక్రమం ద్వారాప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న క్రమంలో జనం నుంచి పెద్ద ఎత్తున మీరు రాజకీయ పార్టీ పెట్టాలి మా పక్షాన నిలబడాలని పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన రాగానే ప్రజల కోరిక మేరకు కల్వకుంట్ల కవిత ఈనెల 25 ఏప్రిల్ 2026 రోజున మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ లో పెద్ద ఎత్తున లక్షలాది మందితో కొత్త పార్టీ ఆవిర్భావం చేయడానికి పూర్తి ఏర్పాట్లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలకు తావు లేకుండా అన్ని జాతీయ పార్టీలు ఉన్నాయి కాబట్టి ప్రజల కోరిక మేరకు కవితక్క పార్టీని తెలంగాణ జాగృతి పార్టీని ఏర్పాటు చేసే క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేసుకోవడం జరిగింది కాబట్టి వేములవాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున యువతి యువకులు విద్యార్థులు మహిళలు రైతులు ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా మ్యాకమల్ల అశోక్...!

### ఘనంగా సన్మానించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు


**జమ్మికుంట ఏప్రిల్ 22 ప్రజాతీర్పు**

జిల్లా కాంగ్రెస్ నియామక జాబితాలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మ్యాకమల్ల అశోక్ జిల్లా కార్యదర్శిగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కార్యదర్శిగా నియమించబడిన అశోక్ ని బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాయితీతో పని చేసుకుంటూ వెళ్తున్న కార్యకర్తలకు గుర్తింపు తప్పనిసరిగా ఉంటుందని దీనికి నిదర్శనం అశోక్ ని జిల్లా కార్యవర్గంలోకి తీసుకోవడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, సదయ్య, ఎగేటి కుమారస్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశురాం రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివారెడ్డి, సాయిని రవి, మేకమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వల ప్రాజెక్ట్,తనుగుల చెక్ డ్యాంలను పునరుద్ధరించండి...వొడితల ప్రణవ్..

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ప్రణవ్..
- త్వరలో పనులు చేపడతామని హామీ..

**జమ్మికుంట ఏప్రిల్ 22 ప్రజాతీర్పు**



వీణవంక,జమ్మికుంట మండలాల్లోని రైతుల సాగు నీరు అందించే కల్వల ప్రాజెక్ట్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ సచివాలయంలోని వారి ఛాంబర్ లో కలిసి విన్నవించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..ఈ మేరకు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు.అలాగే గుంపుల–శంభునిపల్లి గ్రామాల పరిధిలోని తనుగుల చెక్ డ్యాంను కూడా త్వరితగతిన పునరుద్ధరణ చేయాలని కోరారు.రైతులకు సాగు నీటి విషయంలో ఇబ్బందులు కలగకుండా చాలా ఉపయోగపడతాయని తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో పనులు మొదలు పెడతామని తెలిపారు.



## బెల్లంపల్లిరైల్వే స్టేషన్ లో సూపర్ ఫాస్ట్ రైళ్లు ఆపాలి

### డీఆర్ఎం కు మున్సిపల్ చైర్పర్సన్ పలువురు కౌన్సిలర్ల వినతి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 22**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లను నిలిపివేయాలని కోరుతూ మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ డీఆర్ఎం గోపాలకృష్ణన్ కు వినతిపత్రం అందజేశారు. బుధవారం బెల్లంపల్లికి వచ్చిన సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్‌ను కలిసి ఈ మేరకు వినతి తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ. దక్షిణ మధ్య రైల్వేకు ఏటా కోట్ల రూపాయల ఆదాయం అందిస్తున్న బెల్లంపల్లి స్టేషన్లో జీటీ, కేరళ, నవజీవన్, హజ్రత్ నిజాముద్దీన్, ఓకా పురి, వందే భారత్ వంటి కీలక రైళ్లను నిలపాలని కోరారు. అలాగే స్టేషన్లో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని పూర్తి స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, ఆర్పీఎఫ్ ఔట్ పోస్ట్ ను సర్కిల్ కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేసి సిబ్బందిని నియమించాలని విన్నవించారు. వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎస్కలేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేయాలని, ప్రయాణికుల కోసం ఏటీఎం సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుడా 10వ వార్డు రైల్వే కాలనీలో మురుగునీరు రోడ్డుపైకి రావడం సమస్యగా మారిందని, దీనికి శాశ్వత పరిష్కారం కోసం మురుగు కాలువ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై డీఆర్ఎం సానుకూలంగా స్పందిస్తూ, వాటిని జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు డీకొండ పద్మ, కాంపల్లి రాజం, టౌన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, నాయకులు డీకొండ రాజలింగు, దావ రమేష్ బాబు, నెల్లి రమేష్, పోచంపల్లి హరీష్, నీలి కృష్ణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## చెంగిచెర్ల డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ సమ్మె.

**బోడుప్పల్, ఏప్రిల్ 22 ( ప్రజాతీర్పు )**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్లలో ఆర్టీసీ కార్మికుల సమ్మె తీవ్రంగా కొనసాగుతోంది. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది.

చెంగిచెర్లలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సుమారు 250 మంది ఆర్టీసీ కార్మికులు భారీగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మహిళా జేఏసీ సభ్యులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమ్మె సందర్భంగా కార్మికులు నినాదాలతో ఆ ప్రాంతాన్ని మార్మోగించారు. "హామీలు అమలు చేయాలి", "ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. కార్మికులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా తమ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. విలీనం ద్వారా తమకు ఉద్యోగ భద్రత, వేతనాలు, ఇతర సౌకర్యాలు మెరుగుపడతాయని వారు తెలిపారు. మహిళా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని ఒత్తిడి, భద్రతా సమస్యలు, సరైన సౌకర్యాల లేమి వంటి అంశాలను ప్రభుత్వం గమనించాలని కోరారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చకపోతే భవిష్యత్తులో మరింత భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం కారణంగా స్థానికంగా కొంతసేపు రవాణా వ్యవస్థకు అంతరాయం కలిగింది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులో ఉంచారు. మొత్తానికి, చెంగిచెర్లలో నిర్వహించిన ఈ ఆర్టీసీ సమ్మె కార్మికుల ఆవేదనను బహిర్గతం చేస్తూ, ప్రభుత్వం త్వరితగతిన స్పందించాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేసింది.

# ఉద్యోగ విరమణ చేసిన పడాల విశ్వప్రసాద్ కు డిఈఓ చేతుల మీదుగా భగవద్గీత ప్రదానం...

### భారతీయ గురుపరంపరా ప్రపంచానికి ఆదర్శం...

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్22**



జగిత్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మల్యాల స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పడాల విశ్వప్రసాద్ ఉద్యోగ విరమణ సందర్భంగా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము చేతుల మీదుగా జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో విశ్వప్రసాద్ ఎంతో మంది జాతీయభావాలు కలిగిన ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దారని, ఎంతో మంది వివేకానందలాంటి యువతను తయారు చేసారని అన్నారు. భారతీయ సంస్కృతి లో గురువుకు, గురుపరంపరకు విశిష్ఠ స్థానం కలదని ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భావి జీవితం జాతీయత, ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని, జాతీయతే దేశానికి శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రావు, చిటేటి ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు సంయుక్త తనిఖీలు చెయాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా

**చిగురుమామిడి, ఏప్రిల్ 22 ప్రజా తీర్పు**



యాసంగి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం చిగురుమామిడి మండలం పీచుపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగరావు, డీఎం రజనీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ఎటువంటి నష్టమూ వాటిల్లకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో తూకం, తేమయంత్రాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులకు గురైతే వెంటనే మరొకటి ఏర్పాటు చేయాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వీలైనంత మేర ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ కిట్లు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఏఎన్ఎం సేవలు అందుబాటులో ఉండాలని అన్నారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా ధాన్యం కొనుగేళ్ల గణాంకాలను పరిశీలిస్తూ ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు అదేవిధంగా సన్నద్ధం కావాలని సూచించారు.మండలాల వారీగా ధాన్యం కొనుగోళ్లను మండల ప్రత్యేక అధికారులు, రెవిన్యూ, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని, కొనుగోళ్ల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో కొనుగోలు పూర్తయిన ధాన్యం త్వరితగతిన మిల్లింగ్ కోసం వెళ్లేలా చూడాలని, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా ధాన్యం కుప్పలు, రికార్డులు పరిశీలించి.. సిబ్బందికి పలు సూచనలు చేశారు. యంత్రంతో ధాన్యంలోని తేమశాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని డీసీఎస్వోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,తహసిల్దార్లు రమేష్, ఎంపిడివో విజయ్ కుమార్, వ్యవసాయ అధికారులు పూర్ణ చందర్, అయా గ్రామల సర్పంచ్ లు, అధికారులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

**జాబితాపూర్ 'పోషణ్ పక్వాడ'లో వక్తలు**

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 22**

జగిత్యాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో 8వ 'పోషణ్ పక్వాడ' మరియు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పోనిశెట్టి మహేష్ అధ్యక్షతన, సూపర్వైజర్ రాజశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల ఆరోగ్యం, పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు. ? శిశువు జన్మించిన మొదటి 1000 రోజులు అత్యంత కీలకమని, ఆ సమయంలో తల్లి పాలు, సమతుల్య ఆహారం (పండ్లు, కూరగాయలు, పప్పులు, మాంసం) అందించడం ద్వారా పిల్లల పెరుగుదల బాగుంటుందని సూపర్వైజర్ రాజశ్రీ తెలిపారు. ? అంగన్వాడీల్లో 0-6 ఏళ్ల పిల్లలకు ఆటపాటలు, కథలు, బొమ్మల తయారీ ద్వారా శారీరక మరియు మెదడు అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వెళ్లడానికి సిద్ధమైన పిల్లలతో 'గ్రాడ్యుయేషన్ డే ' జరిపించారు. ?మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ.. సరైన ఆహార అలవాట్లు లేకపోవడం వల్లే బీపీ, షుగర్ వంటి వ్యాధులు వస్తున్నాయని, పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. భోజనం చేసేటప్పుడు పిల్లలకు టీవీలు, మొబైల్ ఫోన్లు అలవాటు చేయకూడదని హెచ్చరించారు. సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2018లో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా పోషకాహార లోపాన్ని తరిమికొట్టడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తల్లులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం అందరితో పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, ఏఎన్ఎం విజయలక్ష్మి, వార్డు సభ్యులు నవీన, లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు గంగజమున, స్వరూప, కళావతి, గ్రామస్తులు తల్లులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**

**చిగురుమామిడి, ఏప్రిల్22 (ప్రజాతీర్పు)**

దాన్యం కొనుగోలు కేంద్రాలని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు.బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లో సింగిల్ విండో సొసైటీ,ఐకెపి,డీసీఎంస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి చైర్మన్ తిరుపతిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర 2389రూపాయలను పొందాలని వారు కోరారు.సుందరగిరి,ఓగులాపూర్,గాగిరెడ్డిపల్లె,ఉల్లంపల్లి,సీతారాంపూర్,చిగురుమామిడి, రేకొండ,నవాబుపేట,తదితర గ్రామాల్లో సెంటర్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ విజయ్ కుమార్,సింగిల్ విండో ఇంచార్జ్ వనజ,వ్యవసాయ శాఖ మండల అధికారి తాటిపెల్లి పున్నం చందర్ రెడ్డి,సర్పంచులు జంగ శిరీష వెంకటరమణారెడ్డి,అకవరం భవాని,గోగురి లక్ష్మీ మురహరిరెడ్డి,సన్నీళ్ళ కవిత వెంకటేశం,అలువాల శంకర్, గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, గూళ్ల రాజు రజిత,అల్లెపు సంపత్,డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,సింగిల్ విండో సీఈవో కాటం నరసయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్, జిల్లా కార్యదర్శి సాంబారి బాబు,చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,పోటు మల్లారెడ్డి,బొమ్మగాని గౌడ్,సెంటర్ ఇన్చార్జీలు ,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కర్ణ వేదన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ప్రచార కన్వినర్ నాతరి స్వామి

**(దండే భూమన్న ప్రజాతీర్పు మంచిర్యాల) ఏప్రిల్ 22**

బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల్ మండల్ మైలారం గ్రామపంచాయితీలో యువజన కాంగ్రెస్ నాయకులు పోలవేణి మహేష్ సరిత వారి కూతురు కర్ణ వేదన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి , నెన్నల్ మండల్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము రాజన్న, బండి లక్ష్మణ్ ఓ బి సి జిల్లా కో చైర్మన్, తమ్మినవేనీ రాజేష్ గొల్లపల్లె గ్రామ అధ్యక్షులు, బాలు యాదవ్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో'ఆర్డినేటర్, పిల్లి ఆనంద్ తదితరులు మరియు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అమోఘం

**'కాయకల్ప' బృందం ప్రశంసలు**

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 22 (ప్రజా తీర్పు )**

స్థానిక ప్రభుత్వ వైద్యశాల రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, నిర్వహిస్తున్న రికార్డులు అద్భుతంగా ఉన్నాయని 'కాయకల్ప' ఎక్స్టర్నల్ అసెస్మెంట్ టీం సభ్యులు డాక్టర్ రఘు పూజారి మరియు డాక్టర్ జోత్స్న కొనియాడారు. బుధవారం ఆసుపత్రిని సందర్శించిన ఈ బృందం, ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తం చేసింది. ?తనిఖీలో భాగంగా బృందం సభ్యులు ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించారు. ల్యాబ్, నర్సింగ్ సేవలు, వ్యాక్సినేషన్ ప్రక్రియ, మెడికల్ రికార్డ్స్ మరియు డాక్టర్ల పనితీరును నిశితంగా పరిశీలించారు. జనరల్ మరియు పీడియాట్రిక్ వార్డులతో పాటు డెంటల్ సర్వీసెస్, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్లను తనిఖీ చేశారు. 30 పడకల చిన్న ఆసుపత్రి అయినప్పటికీ, ఇక్కడ అందుతున్న డయాలసిస్ మరియు పోస్టుమార్టం సౌకర్యాలను చూసి బృందం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. చికిత్స పొందుతున్న రోగుల నుండి నేరుగా ఫీడ్ బ్యాక్ తీసుకున్న అధికారులు, అందుతున్న సేవల పట్ల రోగులు వ్యక్తం చేసిన సంతోషాన్ని అభినందించారు. ?ముస్కాన్, ఎన్క్వాష్ అవార్డులే లక్ష్యం కావాలి! ?ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్ల అంకితభావాన్ని చూసి అధికారులు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట ఆసుపత్రి కేవలం 'కాయకల్ప' అవార్డుతోనే సరిపెట్టుకోకూడదు. ఇక్కడి ప్రమాణాలను చూస్తుంటే భవిష్యత్తులో ముస్కాన్ మరియు ఎన్క్వాష్ వంటి జాతీయ స్థాయి గుర్తింపులు కూడా సాధిస్తుందన్న నమ్మకం మాకు ఉంది. ?పర్యావరణం మరియు పరిశుభ్రతకు ప్రాధాన్యం ?ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఎకో ఫ్రెండ్లీ మొక్కలు, పచ్చదనం మరియు పరిశుభ్రమైన వాతావరణంపై బృందం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యంగా శానిటేషన్ సిబ్బంది పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి, స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అజ్ఞానపు చీకట్లను పారద్రోలే అక్షర దీపం

- విద్యార్థుల భవితకు దిశానిర్దేశం
- ప్రముఖ ఆంగ్లోపన్యాసకులు డాక్టర్ జి వెంకట దుర్గారావు
- ఘనంగా జరిగిన వినాయకపురం లిటిల్ బర్డ్స్ పాఠశాల వార్షికోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 22 (ప్రజా తీర్పు )**

గ్రామీణ ప్రాంతంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వినాయకపురం లిటిల్ బర్డ్స్ విద్యా సంస్థ వార్షికోత్సవం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ ఆంగ్లోపన్యాసకులు, బహుభాషా కోవిదులు డాక్టర్ జి వెంకట దుర్గారావు తన ప్రసంగంతో అందరినీ ఆలోచింపజేశారు. ?సంస్కృత శ్లోకంతో ప్రారంభమైన జ్ఞాన యజ్ఞం ?కార్యక్రమం సంప్రదాయబద్ధంగా సరస్వతీ దేవి శ్లోకంతో ప్రారంభమైంది. "జయ నీలోత్పల విరాజితే జయ మాతంగ తనయే' అంటూ సాగిన ఈ స్తుతి సభికులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. అన్ని భాషలకు తల్లి వంటి సంస్కృత భాషను నేర్చుకోవాలని, అది మన మూలాలను గౌరవించడమేనని వారు పిలుపునిచ్చారు.


**గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించే జ్యోతి**

?ప్రొఫెసర్ డాక్టర్ జి వెంకట దుర్గారావు తన ప్రసంగంలో గురువు ప్రాముఖ్యతను వివరిస్తూ "అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా" అనే శ్లోకాన్ని ఉదహరించారు. మన కళ్లకు అజ్ఞానమనే పొరలు కమ్మినప్పుడు, జ్ఞానమనే అంజనంతో ఆ పొరలను తొలగించి మనకు ప్రపంచాన్ని చూపేవాడే నిజమైన గురువు అని ఆయన కొనియాడారు. ?గ్రామీణ ప్రాంతంలో విద్యా కుసుమం ?సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ధనరాజు, వారి సతీమణి వైస్ ప్రిన్సిపాల్ కృషిని వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఒక ఏజెన్సీ లేదా వెనుకబడిన గ్రామీణ ప్రాంతంలో విద్యా సంస్థను నడపడం ఎంతో సాహసోపేతమైన విషయమని, లాభాపేక్ష లేకుండా విద్యార్థుల కోసం వారు పడుతున్న తపన అభినందనీయమని అన్నారు. ?విద్యార్థులే దేశ భవిష్యత్తు క్లాస్‌రూమ్‌లోనే దేశ భవిష్యత్తు నిర్మించబడుతుందని, ఇక్కడి నుంచే రేపటి ఐఏఎస్ అధికారులు, రాజకీయ నాయకులు, మేధావులు ఉద్భవిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విద్యా యజ్ఞంలో కేవలం యాజమాన్యమే కాకుండా గ్రామస్తులు, రాజకీయ నాయకులు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని హితవు పలికారు. ?ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరించాయి. అక్షరమే ఆయుధంగా మలచుకుని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ చేసిన నృత్య ప్రదర్శనలు విద్యార్థులను తల్లిదండ్రులను ఎంతో ఆలోచింపజేశాయి.

# శ్రీలక్ష్మీ నృసింహస్వామి తిరు కల్యాణ మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**(మదు, ప్రజాతీర్పు సూర్యాపేట) ఏప్రిల్ /22**




లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మట్టపల్లి మహా క్షేత్రం మఠంపల్లి నందు శ్రీ స్వామివారి తిరు కల్యాణ మహోత్సవములు ది.29.04.2026 నుండి 04.05.2026 వరకు నిర్వహించుటకు ముందస్తు ఏర్పాట్ల పై సంబంధిత శాఖల అధికారులతో సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం లోని వి సి హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వేబెక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఇట్టి కళ్యాణ మహోత్సవమునకు విచ్చేయు వేలాది మంది భక్తులకు ఎటువంటి ఆటంకములు జరగకుండా మిషన్ భగీరథ శాఖ నిరంతరం నీటి సరఫరా చేయాలని,పోలీస్ శాఖ వారిని పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని,వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపు మరియు ఒక అంబులెన్స్ సిద్ధముగా ఉంచే విధముగా ఏర్పాటు చెయ్యాలని,ఆర్టీసీ కళ్యాణ మహోత్సవ ములకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని,విద్యుత్ శాఖ సరఫరాకు ఆటంకం కలగకుండా నిరంతరం సరఫరా ఉండే విధంగా చూడాలని,మట్టపల్లి గ్రామపంచాయతీ దేవాలయ పరిసర ప్రాంతాలు పారిశుధ్యం చేయుటకు, ఫైర్ సర్వీస్ వారిని ఫైర్ ఇంజన్ స్టాండ్ బై చేయుటకు, సాగర్ సిమెంట్ మరియు నాగార్జున సిమెంట్ వారి సహకారంతో భక్తులకు స్నాక్స్ అందించుట,దేవస్థానం వారు క్యూలైన్స్ ఏర్పాటు మరియు పార్కింగ్ స్థలంలో సీసీ కెమెరా ఏర్పాటు,వృద్ధులకి,దివ్యాంగులకు ఉచిత ఆటో ఏర్పాటు మొదలగునవి పకడ్బందీ ఏర్పాట్లు చేయవలసినదిగా సూచనలు చేశారు.దేవస్థానం అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లి రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి యొక్క సహాయ సహకారాలు సేవా దృక్పథంలో అందించి శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవములు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జడ్పీ సీఈఓ డి శిరీష,హుజూర్ నగర్ ఆర్డిఓ వి.శ్రీనివాసులు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నల్గొండ కే భాస్కర్,దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయకుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.జ్యోతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కల్గిన, ఆదర్శవంతమైన ఉధ్యాయురాలు పద్మ

- ఉపాధ్యాయులందరికి హెల్త్ కార్డులు
- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**కోహెడ, ఏప్రిల్ 22 (ప్రజాతీర్పు )**



నెలాఖరులోపు ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డ్స్ అందుతాయని అలాగే పెన్షనర్లందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరలో అందేలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సాంబరాజు పద్మ ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం లక్ష్మీ గార్డెన్స్ కోహెడలో పిఆర్టియు కోహెడ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ నిబద్ధత కల్గిన, ఆదర్శవంతమైన ఉపాధ్యాయురాలు పద్మ అని కొనియాడారు. పదవీ విరమణ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు, సన్మాన గ్రహీత పద్మ తాను వరంగల్ జిల్లాలో మండల రిసోర్స్ పర్సన్ లుగా కలిసి పనిచేసినట్టు పేర్కొన్నారు. పద్మ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మండల, జిల్లా, రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ గాను, జిసిడిఓ గా, పాఠ్య పుస్తక రచయితగా పనిచేసినట్టు పేర్కొన్నారు. వృత్తినిబద్ధతతో పనిచేస్తూ ఏ విభాగంలో పనిచేసిన ఆ విభాగానికి 100% న్యాయం చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల గురించి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ ఈనెలాఖరు వరకు హెల్త్ కార్డ్స్ వస్తాయని, పెన్షనర్ల బకాయిల కోసం ప్రభుత్వం 700 కోట్లు కేటాయించిందని అన్నారు. అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ నాలుగైదు నెలలలో చెల్లించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతున్నామని, గతంలో కంటే ఎక్కువ ఫిట్మెంట్ తో మెరుగైన పిఆర్సిని ఇప్పించేలా కృషి చేస్తానని జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే సమావేశాలలో ముందుగా ఎవరిచే మాట్లాడించాలని సందేహం వచ్చినప్పుడు పద్మ గుర్తుకు వచ్చేదని అన్నారు. ముందుగా పద్మచే మాట్లాడించేవాడిని, చక్కని కంఠంతో, గంభీరంగా, అక్షర దోషాలు లేకుండా మాట్లాడేది, పాటలు కూడా చాలా చక్కగా పాడుతుందని కొనియాడారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, బయోలాజికల్ సైన్స్ బోధిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇచ్చేదని అన్నారు. తన 36 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరిగిందని, వారిలో చాలామంది ఉద్యోగస్తులుగా స్థిరపడి ఈ సమావేశానికి హాజరై, వారిని ఘనంగా సన్మానిస్తూ, వారి అనుభవాలను పంచుకోవడం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులంతా పద్మ లాగా వృత్తినిబద్ధతతో పని చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, తంగళ్ళపల్లి గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు సాంబరాజు పద్మ రమేష్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ సన్మాన గ్రహీత సాంబరాజు పద్మ మాట్లాడుతూ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ రిటైర్డ్ అవుతున్నందుకు సంతోషంగా ఉన్నా తంగల్లపల్లి పాఠశాలను, విద్యార్థులను, గ్రామస్తులు అందర్నీ వదిలి వెళుతున్నందుకు చాలా బాధగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు తమకు చక్కటి సహాయ సహకారాలు అందించారని, వారికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి, కోహెడ హుస్నాబాద్ బెజ్జంకి మండల విద్యాధికారులు ఆర్ పద్మయ్య, బి మనీల, మహంతి లక్ష్మి , తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ బోయిని సంపత్, పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ఆరదాసు శశిధర్ శర్మ వరంగల్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్యక్రమం నిర్వాహకులు, పిఆర్టియు మండల శాఖ బాధ్యులు అన్నాడి మహేందర్ రెడ్డి, దర్శనాల నారాయణ, ముత్యాల సురేందర్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం సరళ, ఎండి మహమూద్, డి కృష్ణారెడ్డి, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పీలు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు,తంగళ్ళపల్లి గ్రామ సెక్రెటరీ రమేష్, వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బౌన్సర్ హెల్మెట్‌కు తగిలి కిందపడ్డ బ్యాటర్.. పిచ్ ప్రమాదకరంగా ఉందంటూ మ్యాచ్ రద్దు..

బౌలర్ వేసిన ఓ బౌన్సర్ హెల్మెట్‌కు తగలడంతో.. బ్యాటర్ కిందపడిపోయాడు. దీంతో ఏకంగా ఆ మ్యాచ్‌నే రద్దు చేశారు. ఈ ఘటన వెస్టిండీస్ దేశవాళీ చాంపియన్‌షిప్ క్రికెట్‌లో జరిగింది. సర్ వివయన్ రిచర్డ్స్ మైదానంలో ట్రినిడాడ్ అండ్ టొబాగో బౌలర్ జేడన్ సీల్స్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అయి లీవార్డ్ ఐలాండ్స్ బ్యాటర్ జెరిమియా లూయిస్ హెల్మెట్‌కు తగిలింది. బంతి గట్టిగా తగలడంతో బ్యాటర్ కిందపడిపోయాడు. తలకు ఉన్న హెల్మెట్‌ను అతను తీసేశాడు. ఆ తర్వాత కాసేపటికి లేచిన బ్యాటర్ లూయిస్ కోపంలో హెల్మెట్‌ను తన్నాడు. పిచ్ నుంచి వెళ్లిపోయాడు. అయితే పిచ్ ప్రమాదకరంగా ఉందని అధికారులు మ్యాచ్‌ను అకస్మాత్తుగా నిలిపేశారు. అప్పటికే ట్రినిడాడ్ బౌలర్ జేడన్ సీల్స్ తన ఖాతాలో ఏడు వికెట్లు వేసుకున్నాడు. నిప్పులు చెరుగుతున్న సీల్స్ బౌలింగ్ ధాటికి బ్యాటర్ లూయిస్ నిలవలేకపోయాడు. ఆ సమయంలో లీవార్డ్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 140 రన్స్ చేసింది. బ్యాటర్ లూయిస్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాంకషన్ చెకింగ్ చేశారు. అతను నిలకడగా ఉన్నట్లు తేల్చారు. పిచ్ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్న నేపథ్యంలో మ్యాచ్‌ను రద్దు చేసినట్లు వెస్టిండీస్ బోర్డు ప్రకటన చేసింది. వెస్టిండీస్ చాంపియన్‌షిప్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌ను డ్రాగా ప్రకటించారు.



# ఐ కే పి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) ఏప్రిల్ 22**



పెద్దలింగాపూర్, లో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్నిఏఎంసీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి సర్పంచ్ గన్నేరశీ వసంత నర్సయ్య ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లవేని రమేశ్, వార్డు సబ్యులు, మార్కెటింగ్ డైరెక్టర్ కేతిరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు పాశం రాజేందర్ రెడ్డి కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి ఐకేపీ సిబ్బంది , హమాలి కార్మికులు గ్రామ రైతులు,తదితరులు పాలుగోన్నారు

# డంపింగ్ యార్డ్ రద్దు పై స్పీడ్ పెంచిన ఎమ్మెల్యే కౌశిక్

## నేడు హుజురాబాద్ మండలంలో కౌశిక్ రెడ్డి పాదయాత్ర

**హుజురాబాద్, ఏప్రిల్ 22 (ప్రజాతీర్పు)**



హుజురాబాద్ లో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ రద్దు కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేసే పనిలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిమగ్నమయ్యారు. హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు ఆయన గురువారం సాయంత్రం నాలుగు గంటలకు పాదయాత్రను ప్రారంభించానున్నారు. వేలాదిమంది గులాబీ శ్రేణులతో ఆయన పాదయాత్ర సగం ఉంది. ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ప్రకటన చేసినప్పటి నుండి ఆయన ప్రభుత్వంపై తీవ్రమైన విమర్శలు చేస్తూనే ఉన్నారు. డంపింగ్ యార్డ్ తో కాలుష్యం తీవ్రమవుతుందని, రైతులు పిల్లలు మహిళలు బతికే పరిస్థితి ఉండదని పశుపక్షాదులకు ఇబ్బందులు కలుగుతాయని పర్యావరణం దెబ్బతింటుందని కౌశిక్ రెడ్డి చెబుతున్నారు. ప్రాణం పోయినా పర్వాలేదు కానీ డంపింగ్ యార్డ్ ను అడ్డుకుంటాను అని ఆయన హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ కాంట్రాక్ట్ పనులు ఏ కంపెనీ కూడా తీసుకోవద్దని తీసుకుంటే అడ్డుకుంటానని కూడా ఆయన స్పష్టం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ రద్దు చేయాలంటూ ఆందోళనలు జరుగుతుండగా.. ఇందులో కౌశిక్ రెడ్డి తన గళాన్ని ఎక్కువగా వినిపించారు. మొదట అసెంబ్లీలో ఈ అంశాన్ని ఆయన లేవనెత్తారు. అనంతరం హుజురాబాద్ బందుకు పిలుపునిచ్చారు. తర్వాత మండలంలోని గ్రామాల్లో తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. అలాగే పలుసార్లు హైదరాబాదులోనూ ప్రెస్మీట్లో మాట్లాడారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రను కూడా కలిసి వినతిపత్రం అందజేశారు. జేఏసీ దీక్షలో భాగంగా అంబేద్కర్ కూడలి వద్ద ఒకరోజు దీక్ష ఆయన చేశారు. రాత్రిపూట కూడా అక్కడే బస చేశారు. ఇటీవల అక్కడే మల్లన్న పట్నాలు కార్యక్రమం కూడా విజయవంతంగా నిర్వహించారు. తాజాగా ఆయన పాదయాత్రకు కూడా శ్రీకారం చుడుతున్నారు. మొదట పోతిరెడ్డి పేట నుండి హుజురాబాద్ కు, తర్వాత మిగతా గ్రామాల్లో కూడా ఆయన పాదయాత్ర చేయనున్నారు. తాజాగా ఎక్కడ చూసినా డంపింగ్ యార్డ్ పై చర్చనే జరుగుతోంది. దీన్ని పెద్ద ఉద్యమంగా తీర్చిదిద్దే పనిలో కౌశిక్ రెడ్డి ఉన్నట్టు తెలుస్తోంది. డంపింగ్ యార్డ్ ను స్వయంగా ముఖ్యమంత్రి ప్రతిపాదించారని ఆయన ఆధారాలతో సహా చెప్తున్నారు. డంపింగ్ యార్డ్ విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని ఎండగట్టే విధంగా ఆయన దూకుడు పెంచుతున్నారు. డంపింగ్ యార్డ్ వద్దంటూ జేఏసీ చేస్తున్న ఆందోళనలు బలోపేతం అయ్యేవిధంగా.. వారికి మద్దతు ఇస్తూనే.. తాను కూడా బలంగా తన వానిని వినిపిస్తున్నారు. ప్రభుత్వంపై ప్రతిరోజు విమర్శలు ఎక్కు పెడుతున్నారు. డంపింగ్ యార్డ్ పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఇరకాటంలో పడేవిధంగా కౌశిక్ రెడ్డి వ్యూహం చేస్తున్నారు. కౌశిక్ రెడ్డి స్పీడ్ కారణంగానే ఇప్పటికిప్పుడు ప్రభుత్వం ఆ విషయంలో ముందుకు పోలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఏది ఏమైనా కౌశిక్ రెడ్డి పాదయాత్ర నియోజకవర్గంలో, రాజకీయ వర్గాల్లో సర్వత్ర చర్చనీయాంశం కావడంతో పాటు.. ఒక ఎమ్మెల్యే స్థాయిలో పాదయాత్రతో ప్రభుత్వం పై ఒత్తిడి కూడా పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇండస్ట్రీలో తోప్ హీరోయిన్.. అయినా అద్దె ఇంట్లోనే ఉంటున్న బ్యూటీ.. ఆమె ఎవరంటే



సినిమాల్లోనే కాదు సోషల్ మీడియాలో ఈ హీరోయిన్ క్రేజ్ మాములుగా ఉండదు. సినిమాలతో పాటు నెట్టింట కూడా అభిమానులను అలరిస్తూ రచ్చ చేస్తుంటుంది ఈ ముద్దుగుమ్మ. సినిమాల్లో విభిన్నమైన పాత్రలు చేయడమే కాదు. సోషల్ మీడియాలో రకరకాల ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అందరికంటే ఈ అమ్మడు కాస్త డిఫరెంట్ అనే చెప్పాలి. తెలుగులో ఈ అమ్మడు చేసింది కొన్ని సినిమాలే అయినా విపరీతమైన ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. ఆమె ఎవరో కాదు ముద్దుగుమ్మ అదా శర్మ. హీరోయిన్ అదాశర్మ. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, నితిన్ కాంబోలో వచ్చిన హార్ట్ ఎటాక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ అందాల భామ. ఈ మూవీ డిజాస్టర్ అయినప్పటికీ యూత్ హార్ట్స్ దొచేసింది ఆదా శర్మ. ఫస్ట్ మూవీతోనే యూత్ లో క్రేజ్ సొంతం చేసుకున్న ఈ వయ్యారికి వరుస ఆఫర్స్ వస్తాయనుకున్నారు. కానీ అలా జరగలేదు. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన అదా.. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే సెకండ్ హీరోయిన్ గా కనిపించింది. ఆ తర్వాత అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడే ది కేరళ స్టోరీ అనే సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. కానీ విడుదలకు ముందే ఈ మూవీ వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ ఇండస్ట్రీలోనూ అదాకు అంతగా ఆఫర్స్ రాలేదు. హిందీలో ఆడపాదడపా చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంటుంది అదా శర్మ. ప్రస్తుతం సరైన అవకాశాల కోసం వెయిట్ చేస్తున్న అదా శర్మ.. ఇప్పుడు ఇన్ స్టాలో సందడి చేస్తుంది.ఇదిలా ఉంటే ఈ చిన్నది దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ ఇంట్లో అద్దెకు ఉంటుంది. ఎక్కడైతే సుశాంత్ సూసైడ్ చేసుకొని చనిపోయాడో అదే ఫ్లాట్ లో ఆమె అద్దెకు దిగింది.

# బాబీ సినిమాలో గ్లామరస్ బ్యూటీ.. బంపర్ ఆఫర్ కొట్టేసిందిగా.. !!



మెగాస్టార్ చిరంజీవి వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఇటీవలే మన శంకరవరప్రసాద్ గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి విడుదలైన ఈ మూవీకి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. తాజాగా దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చిరంజీవి ఒక భారీ ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో, ఈ కొత్త సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మెగాస్టార్ చిరంజీవి వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఇటీవలే మన శంకరవరప్రసాద్ గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి విడుదలైన ఈ మూవీకి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. తాజాగా దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో చిరంజీవి ఒక భారీ ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో, ఈ కొత్త సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో టాలీవుడ్ యంగ్ బ్యూటీ డింపల్ హయాతి ఒక కీలకమైన పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అది కూడా సాదాసీదా పాత్ర కాదు, మెగాస్టార్‌ను ఢీకొట్టే పవర్‌ఫుల్ నెగటివ్ రోల్ అని తెలుస్తోంది. సాధారణంగా గ్లామరస్ పాత్రలకు పరిమితమయ్యే డింపుల్, ఈ సినిమాలో విలనిజం పండించబోతుండటం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యింది. తన నటనతో, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ పాత్రకు ఆమె పూర్తి న్యాయం చేస్తుందని చిత్ర బృందం భావిస్తోంది. దర్శకుడు బాబీ తన సినిమాల్లో ప్రతినాయక పాత్రలను చాలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తుంటారు. చిరంజీవితో చేయబోయే ఈ సినిమాలో కూడా విలన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉందట. ఒక వైపు చిరంజీవి మాస్ మేనరిజమ్స్, మరోవైపు డింపల్ హయాతి నెగటివ్ షేడ్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే, డింపల్ కెరీర్‌కు ఇది ఒక పెద్ద మలుపు అవుతుందని చెప్పవచ్చు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020